వుదయం



# కొలనుపాక వంతెన పనుల పరిశీలన



యాదాద్రి భువనగిరి.

రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు శ్రీ బీర్ల అయిలయ్యగారు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొలనుపాక వాగు హై లెవెల్ వంతెన నిర్మాణ పనులను ఆలేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు మాజీ ఎంపీపీ (XMPP) గంధమల్ల అశోక్ గారు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల పురోగతిని పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులకు, కాంట్రాక్టర్లకు తగు సూచనలు చేయడం జరిగింది. దశాబ్దాలుగా ప్రయాణ ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజలకు ఈ వంతెన నిర్మాణం పూర్తయితే శాశ్వత పరిష్కారం లభిస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మరియు పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గంధమల్ల అశోక్ గారు (ఆలేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, XMPP), గాదే సోమిరెడ్డి గారు (కొలనుపాక గ్రామ శాఖ అధ్యక్షులు), ఇమ్రాన్ ఖాన్ గారు, వార్డు సభ్యులు: సిహెచ్. రమేష్, ఎం. సత్తయ్య, వి. పరశురాములు, వి. నరసింహులు, ఇతరులు:డాక్టర్ రమేష్‌గారు, సాయి, దూడల రమేష్ తదితర మండల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చండూరు చౌరస్తాలో బస్ షెల్టర్లు

చండూరు,
ఆగస్టు 12 (వుదయం):



మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన చౌరస్తాలో ప్రయాణికుల సౌకర్యార్థం తక్షణమే బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారులు కళ్లెం సురేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, కమిషనర్ మల్లేశంలను కలసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చండూరు ప్రధాన కేంద్రంతో పాటు వాటర్ ట్యాంక్ సెంటర్ వంటి రద్దీ ప్రాంతాల్లో సరైన నిరీక్షణ కేంద్రాలు లేక ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ గంటల తరబడి బస్సుల కోసం వేచి చూడాల్సి వస్తోందని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా చండూరు ప్రధాన చౌరస్తా, వాటర్ ట్యాంక్ సెంటర్ వద్ద ఆధునిక బస్ షెల్టర్లు నిర్మించడంతో పాటు ప్రయాణికులు కూర్చోవడానికి బెంచీలు, సురక్షితమైన తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఆర్టీసీ బస్సులన్నీ నిర్దేశిత ప్రాంతాల్లోనే ఆగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, పట్టణంలో ప్రయాణికుల ఇబ్బందుల ను దృష్టిలో ఉంచుకుని ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎర్ర జల్ల లింగయ్య, మొండికత్తి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీ పనులు వేగవంతం

సూర్యాపేట, ఆగస్టు 12:
వుదయం ప్రతినిధి



ఇందిరమ్మ మోడల్ కాలనీ జి+1 ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, చిన్న చిన్న లోపాలు ఉన్నా వెంటనే రెక్టిఫై చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ఇండ్ల సముదాయాల్లో మిగిలిపోయి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.హుజూర్ నగర్ రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న మోడల్ కాలనీ ఇండ్లను జిల్లా కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పారదర్శకంగా పంపిణీ ప్రక్రియ పూర్తి చేస్తాం" అని తెలిపారు.ప్రతి బ్లాక్‌లో ఇన్స్పెక్షన్లుఇటీవల మంత్రి ఆదేశాల మేరకు హౌసింగ్ యూనిట్లలోని ప్రతీ బ్లాక్ ను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇండ్లలో ఉన్న చిన్న చిన్న లోపాలను గుర్తించి వాటి జాబితాను సిద్ధం చేయాలని సూచించారు.

ఆ లోపాలను వెంటనే సరిదిద్దాలని సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇండ్లతో పాటు డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు వంటి మౌలిక వసతుల కల్పన పనులను వేగవంతం చేయాలని సూచించారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్ పనులు వేగవంతం

ఇండ్ల సముదాయం ప్రాంగణంలో మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవన పునాది పనులు, డైనింగ్ హాల్ నిర్మాణాలు ప్రస్తుతం వేగంగా జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. వీటితో పాటు అంగన్‌వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ హాళ్లు, షాపింగ్ కాంప్లెక్స్ లు, స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ల నిర్మాణ పనులకు ప్రాధాన్యతనిచ్చి పూర్తి చేయిస్తున్నట్లు వివరించారు. వివిధ శాఖల మధ్య సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను హెచ్చరించారు.ఆర్డీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా ప్రాథమికంగా 1,805 మంది అర్హులైన లబ్ధిదారులతో జాబితాను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. అయితే ఈ జాబితాపై వచ్చిన ఫిర్యాదులు, అభ్యంతరాలను ప్రత్యేక బృందాల ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామని తెలిపారు. "అర్హత లేని వారి పేర్లు ఉంటే తొలగిస్తాం. నిజమైన పేదలకు మాత్రమే ఇండ్లు కేటాయిస్తాం. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదు" అని కలెక్టర్ తేల్చి చెప్పారు.పాల్గొన్నవారుఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, పిడి హౌసింగ్ జబ్బర్ అహ్మద్, తహసిల్దార్ కవిత, మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, గుత్తేదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ భూముల రక్షణ కోసం ఆమరణ నిరాహార దీక్ష

- సమస్య పరిష్కారమయ్యే వరకు దీక్ష విరమించేది లేదు
- మహారుద్ర సేన వ్యవస్థాపకులు కొండా చరణ్

చర్ల,
ఆగస్టు 12:(వుదయం ప్రతినిధి)



చర్ల మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం పక్కన సర్వే నంబర్ 117లో ఉన్న శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ భూములను ఆక్రమణదారుల నుంచి రక్షించాలని డిమాండ్ చేస్తూ మహారుద్ర సేన వ్యవస్థాపకులు కొండా చరణ్ బుధవారం ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు.ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ.. సుమారు రెండేళ్లుగా కొందరు వ్యక్తులు ఆలయ భూమిని ఆక్రమించి అక్రమంగా ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నారని ఆరోపించారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులకు, ప్రస్తుత తహసీల్దార్‌కు అనేకసార్లు ఫిర్యాదులు చేయడంతో పాటు 50కిపైగా వినతిపత్రాలు అందజేసినా ఇప్పటివరకు ఆక్రమణదారులపై చర్యలు తీసుకోలేదని అన్నారు. నోటీసులు ఇస్తామని, నివేదిక తయారు చేస్తామని అధికారులు చెబుతున్నారే తప్ప ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. సంవత్సరాలు గడుస్తున్నా ఆలయ భూములకు రక్షణ కల్పించలేకపోవడం రెవెన్యూ వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల ఆక్రమణదారులకు మరింత ధైర్యం వస్తోందని అన్నారు. ఆలయ భూములను పరిరక్షించకపోవడం హిందూ సమాజ మనోభావాలను దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారమయ్యే వరకు ఆమరణ నిరాహార దీక్ష విరమించేది లేదని స్పష్టం చేశారు. ఆలయ భూముల రక్షణ కోసం జరుగుతున్న దీక్షకు వివిధ దేవాలయాల కమిటీలు మద్దతు తెలిపి సమస్య పరిష్కారానికి సహకరించాలని కోరారు.దీక్షకు శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. అలాగే చర్ల మండల యువజన నాయకులు, ప్రముఖ న్యాయవాది పరిటాల సంతోష్, లోక్ రక్షక్ పార్టీ నాయకులు కొండా ప్రమోద్, మహిళా రక్షక్ సంఘ్ జిల్లా అధ్యక్షురాలు చిట్టిమల్ల సుజాత, మైనారిటీ రక్షక్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.కె. భాష తదితరులు దీక్షకు మద్దతు తెలిపారు.

# మహంకాళి సేవలో ఏనుగు మనోహర్‌రెడ్డి



వేములవాడ,
ఆగస్టు 12 (వుదయం ప్రతినిధి) :

వేములవాడ పట్టణంలో వైభవంగా జరుగుతున్న శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల మహోత్సవం సందర్భంగా బుధవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన హోమ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా అమ్మవారి కృపతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు కందుల క్రాంతి కుమార్, దేవరాజు, మహేష్, కరుణాకర్, భూమేష్, వేణు, పాషా, అనిల్ తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

# మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

- విద్యార్థుల సౌకర్యార్థం మల్లేపల్లి డిగ్రీ కళాశాల తరగతులు ఇక్కడే నిర్వహించాలి: కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని,
ఆగస్టు 12 (వుదయం ప్రతినిధి):



మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర)లో ఖాళీగా ఉన్న మొదటి అంతస్తును వినియోగంలోకి తీసుకొని, మల్లేపల్లి డిగ్రీ కళాశాల తరగతులను తాత్కాలిక ప్రాతిపదికన అక్కడ నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.బుధవారం మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలను కలెక్టర్ పరిశీలించారు. కళాశాల భవనం, తరగతి గదులు, ఖాళీగా ఉన్న మొదటి అంతస్తును పరిశీలించారు. మల్లేపల్లి డిగ్రీ కళాశాలకు దూరం ఎక్కువగా ఉండటంతో విద్యార్థులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా మహిళా విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్న విషయం తన దృష్టికి వచ్చిందని తెలిపారు.విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మల్లేపల్లి డిగ్రీ కళాశాల తరగతులను తాత్కాలికంగా మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఖాళీగా ఉన్న మొదటి అంతస్తులో నిర్వహించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. తరగతుల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలను సమన్వయంతో కల్పించాలని అధికారులను ఆదేశించారు.ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలకు పరిష్కారం చూపాలి

ప్రజలకు సంబంధించిన సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా శాఖల వారీగా సమన్వయంతో పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ ఆరిపోద్దిన్, పాలకుర్తి మండల ప్రత్యేక అధికారి, జడ్పీ సీఈఓ నరేందర్, ఎంపీడీవో రమేష్, తహసీల్దార్ రాజేశ్వర్ రావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలి...

- రైతులకు రవాణా చార్జీలు చెల్లించాలి.. మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రాన్ని అందజేసిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల
ఆగస్టు 12 (వుదయం ప్రతినిధి)



కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్ మండలం ముత్యంపేట లో గల రైతు ఆధారిత పరిశ్రమ అయినటువంటి షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని రైతులకు రవాణా చార్జీలు చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి ఎన్ డి ఎస్ ఎల్ సభా సంఘం చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబును బుధవారం హైదరాబాదులోని గాంధీభవన్లో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు ఇటీవల కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య తో కలిసి జువ్వాడ కృష్ణారావు ఎస్ ఐ ఆర్ కార్యక్రమాల అమలు తీరును పరిశీలిస్తూ కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ లతో నిర్వహించిన పునఃశ్చరణ కార్యక్రమంలో భాగంగా స్థానిక చెరుకు రైతుల విన్నపం మేరకు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని జువ్వాడ కృష్ణారావు రైతులకు హామీ ఇచ్చారు ఇందులో భాగంగా బుధవారం మంత్రి శ్రీధర్ బాబు ని కలిసి విజ్ఞప్తి చేశారు చెరుకు రైతులకు ముత్యంపేట నృత్యం షుగర్ ఫ్యాక్టరీ పరిధిలోని చెరుకు పండించిన రైతులు దూర ప్రాంతాల్లో ఉన్న కామారెడ్డి ఫ్యాక్టరీకి తరలించడానికి రవాణా చార్జీలు భారమయ్యాయని అదేవిధంగా చక్కర రికవరీ శాతం కూడా తగ్గుతున్నదని కాబట్టి టన్నుకు 400 రూపాయల రవాణా చార్జీలు చెల్లించాలని కోరారు ముత్యంపేట చక్కర కర్మాగారాన్ని వెంటనే తెరిపించడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీధర్ బాబును జువ్వాడి కృష్ణారావు కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యమంత్రి కి విన్నవించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పినట్లు జువ్వాడి కృష్ణారావు తెలిపారు

# నిరుపేద శవాన్ని స్వగృహానికి తరలించడానికి కృషి చేసిన ఎమ్మెల్యే సంజయ్



రాయికల్
ఆగస్టు 12 (వుదయం విలేకరి)

రాయికల్ మండలం మైతాపూర్ గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ లా కోరిక మేరకు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ నిరుపేద అయిన దుమాల రవి శవానికి మహితాపూర్ గ్రామపంచాయతీ కుల సంఘం ఆధ్వర్యంలో అంతక్రియలు ఏర్పాటు చేయగా వారిని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అభినందించారు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ వార్డును బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ పరిశీలించారు అనంతరం జగిత్యాల పాత బస్టాండ్ ఆసుపత్రిలో జ్వరం దగ్గు బీపీ షుగర్ వాంతులు విరేచనాలు కాళ్ల నొప్పులు బొక్కలకు సంబంధించిన వైద్యులు అందుబాటులో ఉన్నారని ప్రజలు వైద్య సేవలను ఉపయోగించుకోవాలన్నారు త్వరలో ట్రామా సెంటర్ అందుబాటులోకి రానుంది అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ విజయ రెడ్డి నాయకులు నక్కల రవీందర్ రెడ్డి బాల ముకుంద కూతురు శేఖర్ ముతులాపురం శేఖర్ గంగాధర్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు

# సార్వత్రిక టీకా కార్యక్రమంపై డీఎంహెచ్‌వో ప్రత్యేక పర్యవేక్షణ

-- తిప్పాపూర్ సబ్‌సెంటర్‌లో టీకాల కార్యక్రమాన్ని పరిశీలించిన డీఎంహెచ్‌వో.

వేములవాడ,
ఆగస్టు 12 (వుదయం ప్రతినిధి) :



జిల్లాలో సార్వత్రిక వ్యాధి నిరోధక (యూనివర్సల్ ఇమ్యునైజేషన్) కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ వైద్య సిబ్బందికి సూచించారు, బుధవారం తిప్పాపూర్ సబ్ సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించిన ఆమె, చిన్నారులు, గర్భిణులకు అందిస్తున్న టీకాల కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా టీకాల నిల్వ విధానం, కోల్డ్ చైన్ నిర్వహణ, టీకాల రికార్డుల నమోదు, సెషన్ నిర్వహణతో పాటు ప్రజలకు అందుతున్న వైద్య సేవలను సమగ్రంగా తనిఖీ చేశారు,టీకాల ద్వారా నివారించగల వ్యాధుల నుంచి చిన్నారులను రక్షించేందుకు అర్హులైన ప్రతి చిన్నారికి, ప్రతి గర్భిణికి ప్రభుత్వ నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం తప్పనిసరిగా టీకాలు అందేలా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు,సబ్ సెంటర్ పరిధిలో టీకాలకు అర్హులైన చిన్నారులు, గర్భిణులందరినీ గుర్తించి, ఒక్కరూ కూడా టీకాలకు దూరం కాకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. గ్రామస్థాయిలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు సమన్వయంతో ఇంటింటికీ వెళ్లి టీకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అపోహలను తొలగిస్తూ పూర్తి స్థాయిలో టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు,అలాగే టీకాల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, ప్రతి సెషన్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సంపత్ కుమార్, ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నయీమా, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ ఐశ్వర్య, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు కవిత, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ...

- జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్
- కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి... ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి...

కోరుట్ల
ఆగస్టు 11 (వుదయం ప్రతినిధి)




కోరుట్ల పోలీస్ స్టేషన్ ను జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పని తీరు నేరాల దర్యాప్తు పురోగతి ప్రజలకు అందిస్తున్న పోలీస్ సేవలను నిరంతరం పర్యవేక్షించే క్రమంలో భాగంగా ఎస్పీ మంగళవారం కోరుట్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లోని కేసుల నమోదు దర్యాప్తు పురోగతి పెండింగ్ కేసుల వివరాలు తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు ప్రతి కేసులో దర్యాప్తును నిబంధనల ప్రకారం సమర్థవంతంగా చేపట్టి పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు అలాగే పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న స్టేషన్ రికార్డులు కేసు డైరీలు వివిధ రిజిస్టర్లను పరిశీలించారు పోలీస్ సిబ్బంది విధుల్లో క్రమ శిక్షణ బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో ముఖ్యమని స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడి పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను చట్టపరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు స్టేషన్ పరిధిలో బీట్ వ్యవస్థ అమలు రాత్రి గస్తీ నేరాల నియంత్రణ చర్యలు తదితర అంశాలపై ఎస్పీ సమీక్ష నిర్వహించారు రౌడీ షీటర్లు పాత నేరస్తులు నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని నేరాలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు మాదకద్రవ్యాల అక్రమ రవాణా విక్రయాలు వినియోగంపై జీరో టాలరెన్స్ విధానాన్ని అమలు చేయాలని గంజాయి డ్రగ్స్ నిషేధిత పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగించాలని యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు గ్రామాలు విద్యా సంస్థలు వ్యాపార సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆన్‌లైన్ మోసాలు ఓటీపీ కేవైసీ ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌లు డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు హెల్మెట్ సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ప్రమాదకర డ్రైవింగ్ మైనర్ల వాహనాల వినియోగం మోడిఫైడ్ సైలెన్సర్ల పై చట్టపరమైన చర్యలు కొనసాగించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఎస్పి రాములు ఎస్ఐ లు శ్యామ్ రాజ్ గంగాధర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నాపై వచ్చిన ఆరోపణలు నిరాధారం

- రాజకీయంగా ఎదుగుతున్నాననే ఓర్వలేకే అసత్య ఆరోపణలు: తగరం శంకర్‌లాల్

మంథని,
ఆగస్టు 12 (వుదయం ప్రతినిధి):

తనపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, రాజకీయంగా తన ఎదుగుదలను ఓర్వలేక కొందరు అసత్య ఆరోపణలు చేస్తున్నారని దళిత నాయకుడు తగరం శంకర్‌లాల్ అన్నారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తనపై చేసిన ఆరోపణలకు సంబంధించిన వాస్తవాలను ప్రజలకు, మీడియా ప్రతినిధులకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అసత్య ఆరోపణలతో తన రాజకీయ భవిష్యత్తును దెబ్బతీయడంతో పాటు తన కుటుంబాన్ని మానసికంగా ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

తన సతీమణి జెడ్పీటీసీగా ఉన్న సమయంలో పార్టీ మారితే రాజకీయంగా తనకు మంచి అవకాశాలు లభించే పరిస్థితి ఉన్నప్పటికీ, వాటిని న్యాయవ్యవస్థపై తనకు పూర్తి నమ్మకం ఉందని అన్నారు.ప్రజలు తనకు అందిస్తున్న మద్దతుకు కృతజ్ఞతలు తెలిపిన శంకర్‌లాల్, భవిష్యత్తులోనూ ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజాసేవ కొనసాగిస్తానని తెలిపారు. సమావేశంలో ఆయన సతీమణి, మాజీ జెడ్పీటీసీ తగరం సుమలతతో పాటు వేమునూరు జక్కయ్య, నొల్ల సంపత్ మహారాజ్, బొబ్బిలి వెంకన్న, పులి రామన్న, గద్దల శంకర్, ఊట్ల శ్రీనివాస్, బొడ్డు రాజబాబు, చిట్యాల సమ్మయ్య, మంథని సుధాకర్, ఇందారం ఎల్లయ్య, వేముల రాజేశం, వేముల రాజేందర్, మంథని సమ్మయ్య, పులిగంటి మల్లేష్, కేసారపు నరేష్, కాసిపేట మధునయ్య, మంథని లింగయ్య, బాషవేణి మల్లేష్ యాదవ్, ఆకుదారి నరేష్, మంథని రాజపోచయ్య, మంథని కిష్టయ్య, ఆరేపల్లి మల్లయ్య, మంథని సతీష్, ఇనుగాల కొండయ్య, మంథని శంకర్, బుద్ధార్తి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్లూ కోల్ట్ పెట్రో కార్ సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉండాలి...

- జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్
- ప్రజలకు వేగవంతమైన సమర్థవంతమైన సేవలు అందించాలి...

జగిత్యాల
ఆగస్టు 12 (వుదయం ప్రతినిధి)

ప్రజలకు పోలీస్ సేవలు మరింత వేగంగా సమర్థవంతంగా అందించేందుకు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బ్లూ కోల్ట్ పెట్రో కార్ సిబ్బందితో జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ బ్లూ కోల్ట్ పెట్రో కార్స్ సిబ్బంది విజిబుల్ పోలీసింగ్ అత్యవసర స్పందన నేర నియంత్రణ నేరస్తులపై నిఘా కమ్యూనిటీ పోలీసింగ్‌లో కీలక పాత్ర పోషించాలని సూచించారు హాట్‌స్పాట్‌ల వద్ద పెట్రోల్ వాహనాలను కొద్దిసేపు నిలిపి అపరిచిత వ్యక్తులు అనుమానాస్పద వాహనాలు కదలికలను నిశితంగా పరిశీలించాలని సూచించారు ముఖ్యంగా బ్యాంకులు ఏటీఎంల వద్ద అనుమానాస్పద వ్యక్తులు వాహనాల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారుడయల్ 112 కాల్స్‌కు తక్షణం స్పందించాలి... కంట్రోల్ రూమ్ పోలీస్ స్టేషన్ డయల్ 112 లేదా ప్రజల నుంచి అత్యవసర సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు తక్షణ సహాయం అందించాలని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించడం బాధితులు సాక్షుల నుంచి సమాచారం సేకరించడం సంఘటనా స్థలాన్ని భద్రపరచడం వంటి చర్యలను వెంటనే చేపట్టాలని సూచించారు బ్యాంకులు ఏటిఎం ల వద్ద అనుమానాస్పద వ్యక్తులు వాహనాల కదలికలను నిశితంగా పరిశీలించాలని సూచించారు రౌడీషీటర్లు డిసిఎస్ కేడిఎస్ అనుమానితులు ఆస్తి సంబంధిత నేరస్తులు దొంగసొత్తు కొనుగోలు చేసే వ్యక్తులు తరచూ నేరాలకు పాల్పడే వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా కొనసాగించాలని సూచించారు కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత పాఠశాలలు కళాశాలలు కాలనీలు రెసిడెంట్ అసోసియేషన్లు వ్యాపార సంస్థలు ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలతో తరచూ కమ్యూనిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు ఇటీవల జరిగిన కొన్ని సంఘటనల్లో ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తులను సకాలంలో గుర్తించి వేగంగా స్పందించి వారి ప్రాణాలను కాపాడిన బ్లూ కోల్ట్ పెట్రోల్ కార్ సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తతతో సమయస్ఫూర్తితో వ్యవహరించి విలువైన ప్రాణాలను కాపాడటం అభినందనీయమని పేర్కొన్నారు ఈసమావేశంలో డిసిఆర్బి డిఎస్పి రవి కుమార్ బ్లూ కోల్ట్ పెట్రో కార్ సిబ్బంది పాల్గొన్నారు

# రాబోవు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు...



**శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు...**
**జగిత్యాల ధర్మపురి కోరుట్ల మెట్‌పల్లి పట్టణాల్లో బాంబ్ డిస్పోజల్ టీమ్ పోలీసు జాగిలాలతో విస్తృత తనిఖీలు...**

**జగిత్యాల**
**ఆగస్టు 12 (వుదయం ప్రతినిధి)**

ఆగస్టు 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించేందుకు జగిత్యాల జిల్లా పోలీసులు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు జిల్లా సుపరిండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ముఖ్యమైన ప్రాంతాలు ప్రజలు అధికంగా సంచరించే ప్రదేశాలు ప్రభుత్వ కార్యాలయాలు బస్‌స్టాండ్లు రైల్వే స్టేషన్లు మార్కెట్లు తదితర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా జగిత్యాల ధర్మపురి కోరుట్ల మెట్‌పల్లి పట్టణాల్లో బాంబ్ డిస్పోజల్ టీమ్ శిక్షణ పొందిన పోలీసు జాగిలాలతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు ప్రజలు తమ పరిసరాల్లో గుర్తు తెలియని వ్యక్తులు అనుమానాస్పద వాహనాలు బ్యాగులు పార్సిళ్లు లేదా ఇతర వస్తువులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పి సూచించారు అనుమానాస్పద వస్తువులను స్వయంగా పరిశీలించకుండా వాటికి దూరంగా ఉండి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు ఈ తనిఖీల్లో బాంబ్ డిస్పోజల్ టీం డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా సమన్వయంతో పనిచేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి,**
**ఆగస్టు-12 (వుదయం ప్రతినిధి)**

జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యారోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వైద్యారోగ్య శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలో వైద్య సేవలకు అవసరమైన సిబ్బంది నియామక ప్రక్రియను అవసరాలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అందుబాటులో ఉన్న సిబ్బందిని అవసరమైన ఆసుపత్రులకు సర్దుబాటు చేసి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఆసుపత్రుల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని,ప్రభుత్వ ఆసుపత్రుల పరిసరాలు, వార్డులు, వైద్య గదులు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. రోగులకు అవసరమైన మందులు, వైద్య పరీక్షలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించేలా పర్యవేక్షించాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి తక్షణమే చికిత్స అందేలా చూడాలని తెలిపారు.వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి ఆసుపత్రుల్లో ఉత్పత్తయ్యే బయోడిగ్రేడబుల్ వ్యర్థాల నిర్వహణను సక్రమంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర స్థాయిలో సమస్య పరిష్కారమయ్యే వరకు అందుబాటులో ఉన్న మార్గాల ద్వారా వ్యర్థాలను సురక్షితంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో తాగునీరు, విద్యుత్, పారిశుధ్య సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చూడాలని తెలిపారు.సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలుసీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితులను పర్యవేక్షిస్తూ వ్యాధుల వ్యాప్తికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే వైద్య సేవల సంబంధిత ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ పవిత్ర,డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, సుల్తానాబాద్ డీసీహెచ్ఎస్ డాక్టర్ రమాదేవి, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌తోనే ఎరువుల పంపిణీ



**మల్యాల మండలం**
**ఆగస్టు 12 ( వుదయం ప్రతినిధి )**

రైతులకు ఎరువులు పారదర్శకంగా, అవసరానికి అనుగుణంగా, సులభతరంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా "ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ (ఎఫ్ఎఫ్ఎస్ )" అనే నూతన డిజిటల్ విధానాన్ని అమలులోకి తీసుకువచ్చింది. ఈ విధానంలో భాగంగా 2026 ఆగస్టు 17వ తేదీ నుండి మల్యాల మండలంలోని రైతులకు ఎరువుల పంపిణీ పూర్తిగా యాప్ ద్వారానే నిర్వహించబడుతున్నట్లు వెల్లడించారు.ఇప్పటి వరకు అమలులో ఉన్న విధానానికి భిన్నంగా, ఇకపై రైతులు తమ సాగు అవసరాలకు అనుగుణంగా ముందుగానే యాప్‌లో నమోదు చేసుకుని ఎరువులను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. రైతు వివరాలు, సాగు భూమి, పంట వివరాలు, అవసరమైన ఎరువుల సమాచారం ఆధారంగా ఎరువుల పంపిణీ ప్రక్రియ జరుగుతుంది. దీనివల్ల రైతులకు అవసరమైన ఎరువుల ప్రణాళిక మరింత సమర్థవంతంగా రూపొందించబడటంతో పాటు పంపిణీ ప్రక్రియలో పారదర్శకత పెరుగుతుంది.

యాప్‌లో రైతులు ఎలా నమోదు చేసుకోవాలి?రైతులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్‌లో గూగుల్ ప్లే స్టోర్ ద్వారా ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని నమోదు చేసుకోవాలి.ఫార్మర్ ఐడి ఉన్న రైతులు ఫార్మర్ ఐడి లేదా ఆధార్ సంఖ్య ద్వారా లాగిన్ అయ్యి, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీ ద్వారా తమ వివరాలను ధృవీకరించుకోవచ్చు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత రైతు భూమి వివరాలు స్వయంచాలకంగా యాప్‌లో అందుబాటులోకి వస్తాయి.ఫార్మర్ ఐడి లేని రైతులు ఆధార్ సంఖ్యతో ఈ కేవైసీ పూర్తి చేసి, ఓటీపీ ధృవీకరణ అనంతరం నమోదు ప్రక్రియను కొనసాగించవచ్చు.భూమి వివరాలు కనిపించకపోతే ఏమి చేయాలి?కొంతమంది రైతుల భూమి వివరాలు ఫార్మర్ రిజిస్ట్రీ లో అందుబాటులో లేకపోవచ్చు. అలాంటి సందర్భాల్లో యాప్‌లో ఉన్న "సింక్ ల్యాండ్స్ విత్ ఫార్మర్ రిజిస్ట్రీ "సదుపాయాన్ని ఉపయోగించి భూమి వివరాలను సమకాలీకరించుకోవచ్చు.అయినప్పటికీ భూమి వివరాలు అందుబాటులోకి రాకపోతే "ఆడ్ / క్లెయిమ్ ల్యాండ్ " ద్వారా భూమి వివరాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించబడింది. ఇందులో రైతులు తమ యాజమాన్య హోదా లేదా సాగుదారునిగా సంబంధించిన వివరాలను నమోదు చేసి భూమి వివరాలను సమర్పించవచ్చు.పంట వివరాలు నమోదు తప్పనిసరి:

భూమి వివరాలు నమోదు పూర్తయిన తర్వాత రైతులు ప్రస్తుత సీజన్‌లో సాగు చేయబోయే పంటను తప్పనిసరిగా ఎంపిక చేయాలి. అనంతరం ఏ భూమికి ఎరువులు అవసరమో ఆ భూమిని ఎంపిక చేసి, ఆయా పంటలకు అవసరమైన ఎరువుల వివరాలను నమోదు చేయాలి.యాప్‌లో భూమి విస్తీర్ణం మరియు ఎంపిక చేసిన పంట ఆధారంగా జనరల్ ఫర్టిలైజర్ రికామెండేషన్ (జిఎఫ్ఆర్ ) కూడా అందుబాటులో ఉంటుంది. రైతులు అవసరాన్ని బట్టి సూచించిన పరిమాణాన్ని లేదా తమ అవసరానికి అనుగుణంగా పరిమాణాన్ని ఎంపిక చేసుకోవచ్చు.ఎరువుల బుకింగ్ - క్యూఆర్ కోడ్ విధానంరైతులు తమకు అనుకూలమైన ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఎంపిక చేసిన తర్వాత దరఖాస్తు సమర్పిస్తే, యాప్‌లో క్యూఆర్ కోడ్ మరియు టోకెన్ నెంబర్ రూపొందుతుంది. ఆ కోడ్ ఆధారంగా రైతులు ఎరువులను పొందవచ్చు. రైతు స్వయంగా లేదా తాను అధీకరించిన వ్యక్తి ద్వారా కూడా ఎరువులు స్వీకరించే సౌకర్యం ఈ యాప్‌లో కల్పించబడింది.రైతులకు కలిగే ప్రయోజనాలుఈ నూతన విధానం ద్వారా రైతుల వివరాలు, సాగు భూమి, సాగు పంట ఆధారంగా ఎరువుల అవసరాన్ని ముందుగానే అంచనా వేయడం సులభమవుతుంది. అలాగే ఎరువుల పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా, క్రమబద్ధంగా సాగేందుకు అవకాశం కలుగుతుంది. రైతులు తమ దరఖాస్తు స్థితిని యాప్ ద్వారా తెలుసుకోవడంతో పాటు కోడ్ ద్వారా సులభంగా ఎరువులు పొందగలుగుతారు.రైతులకు మండల వ్యవసాయ అధికారి విజ్ఞప్తిమల్యాల మండలంలోని రైతులందరూ ఎరువుల అవసరం వచ్చిన తర్వాత కాకుండా, ముందుగానే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని కోరడమైనది. ఫార్మర్ ఐడి , ఆధార్, మొబైల్ నంబర్, భూమి వివరాలు సిద్ధంగా ఉంచుకొని నమోదు పూర్తి చేసుకోవాలని సూచించారు.

యాప్ వినియోగంలో ఏవైనా సందేహాలు లేదా నమోదు సంబంధిత ఇబ్బందులు ఎదురైనట్లయితే, తమ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ ) లేదా ఎరువుల విక్రయ కేంద్రాలను సంప్రదించి అవసరమైన సహాయం పొందవచ్చు.

# అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద వితరణ...



**సుమారు 800 మందికి అన్న ప్రసాదం...**
**ప్లాస్టిక్ రహిత సేవా కార్యక్రమం...**
**సాంప్రదాయబద్ధంగా గోపూజ...**

**కోరుట్ల**
**ఆగస్టు 12 (వుదయం ప్రతినిధి)**

సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో బుధవారం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం సేవ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు అర్చకులు ఫణీంద్ర శర్మ వైదిక నిర్వహణలో ముందుగా సామూహిక గోపూజ అన్నపూర్ణ మాత పూజా సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టగా సుమారు 800 మంది అన్న ప్రసాదాన్ని స్వీకరించారు కోరుట్ల పట్టణంలో ప్రతి అమావాస్య రోజున పితృదేవతల వీత్యార్థం లోక కళ్యాణం కోసం అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద వితరణ వాట్సాప్ గ్రూప్ సభ్యుల సహకారంతో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో గత 13 నెలలుగా నిరంతరాయంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో మరో విశేషం పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించారు అన్నప్రసాద వితరణకు స్టీల్ ప్లేట్లు స్టీల్ గ్లాసులు మాత్రమే ఉపయోగించి పర్యావరణహితమైన సందేశాన్ని సమాజానికి అందించారు ఇట్టి సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన దాతలు వాట్సాప్ గ్రూప్ సభ్యులు సేవా కార్యకర్తలు భక్తులు పట్టణ ప్రజలందరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్ ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ కోశాధికారి రేగుంట రాజారాం అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద సేవ ప్రోగ్రాం కమిటీ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్ కన్వీనర్ గంప శివకుమార్ ట్రెజరర్ మంచాల రమేష్ సభ్యులు శ్రీపతి రమేష్ కట్కం రంజిత్ కుమార్ పల్లెర్ల మహేందర్ కంతం సదాశివ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పడిగేల శ్రీనివాస్ వెంకటేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య రాచమడుగు శ్రీనివాసరావు కట్కం జగదీశ్వర్ కొత్త గణేష్ మాడిశెట్టి రవీందర్ అడువాల ప్రభాకర్ మల్లన్న చౌదరి సూర్యకాంత్ ఎలిమి బుచ్చన్న కమటాల భాస్కర్ అల్లాడి మహేష్ కొత్త హన్మయ్య గుడిసె కోటేష్ ఎనుగందుల రాజేంద్రప్రసాద్ మహిళా సేవకులు గంప రమాదేవి వనపర్తి రమ్య తదితరులు పాల్గొన్నారు

# టెండర్ గడువు ముగియడంతో షట్టర్లు సీజ్.. భారీగా పోలీసుల మోహరింపు



**పెద్దపల్లి**
**ఆగస్టు 12 (వుదయం ప్రతినిధి)**

పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్‌లో అధికారులు కఠిన చర్యలకు దిగారు. టెండర్ గడువు ముగిసినప్పటికీ దుకాణాలను ఖాళీ చేయకుండా కొనసాగిస్తున్న వ్యాపారులకు పలుమార్లు నోటీసులు జారీ చేసిన అధికారులు.. ఎట్టకేలకు షాపుల షట్టర్లను సీజ్ చేశారు. షాపింగ్ కాంప్లెక్స్‌లోని దుకాణాల టెండర్ గడువు ముగిసిన నేపథ్యంలో వాటిని ఖాళీ చేయాలని అధికారులు ఇప్పటికే ఐదుసార్లు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. అయితే నోటీసులకు సంబంధిత దుకాణదారుల నుంచి స్పందన లేకపోవడంతో అధికారులు బుధవారం చర్యలకు పూనుకున్నారు.భారీ పోలీసు బందోబస్తు మధ్య చర్యలు: షట్టర్ల సీజ్ ప్రక్రియ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు భారీగా పోలీసు బలగాలను మోహరించారు. పోలీసులు బందోబస్తు నిర్వహిస్తుండగా అధికారులు ఒక్కో దుకాణం షట్టర్‌ను సీజ్ చేస్తూ ముందుకు సాగారు. టెండర్ గడువు ముగిసిన తర్వాత కూడా దుకాణాలను ఖాళీ చేయకుండా కొనసాగించడంపై అధికారులు గతంలోనే పలుమార్లు హెచ్చరించినప్పటికీ పరిస్థితిలో మార్పు రాకపోవడంతోనే ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

# ప్రమాద కరంగా తీగల వాగు బ్రిడ్జి వద్ద రోడ్



**శంకర్‌పల్లి**
**ఆగస్టు 12(వుదయం)**

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని చేవెళ్ల-శంకర్‌పల్లి ప్రధాన రహదారి నుంచి రైల్వే స్టేషన్ వరకు నిర్మించిన రహదారి ప్రస్తుతం అత్యంత ప్రమాదకరంగా మారింది. రహదారి సరిగ్గా లేకపోవడంతో పాటు ఆగుడు దిగుడుగా ఉండటంతో నిత్యం వాహనదారులు, బాటసారులు ప్రమాదాలకు గురై గాయపడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చేవెళ్ల రోడ్డుకు చేరుకోవాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు అధికారులు తాత్కాలికంగా మట్టి పోసినా, ఇటీవల కురిసిన వర్షాలకు ఆ మట్టి కొట్టుకుపోయి గుంతలు మళ్లీ బయటపడ్డాయి. దీంతో రహదారి మరింత అధ్వానంగా మారింది.గుంతలతో ప్రమాదకరంగా మారిన ఈ రహదారిపై వీధి దీపాలు కూడా లేకపోవడంతో రాత్రివేళ పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. గుంతలు కనిపించక వాహనదారులు అదుపుతప్పి కిందపడే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. రాత్రి సమయంలో ఈ మార్గంలో ప్రయాణించాలంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ తాత్కాలికంగా మట్టి పోసి చేతులు దులుపుకోవడం కాకుండా రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.రహదారిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడంతో పాటు వీధి దీపాలను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# శ్రీ వాగ్దేవి జూనియర్ మరియు ఒకేషనల్ కళాశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు



**యదాద్రి భువనగిరి**

బోనం ఎత్తి బంగారు మైసమ్మ అమ్మ వారికి నైవేద్యం సమర్పించిన చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్

శ్రీ వాగ్దేవి జూనియర్ మరియు ఒకేషనల్ కళాశాల ఆవరణలో బోనాల ఉత్సవాలను కళాశాల మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ స్వయంగా బోనం ఎత్తి, బంగారు మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. "తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుంది. మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలను కాపాడుకోవడంతో పాటు, వాటి గొప్పతనాన్ని నేటి యువతకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. విద్యార్థులు విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించేలా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కళాశాల ఆవరణలో బోనాల ఉత్సవాలను నిర్వహించాం" అని అన్నారు.బంగారు మైసమ్మ అమ్మవారి ఆశీస్సులతో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది, వారి కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించామని చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు శ్రీ వాగ్దేవి జూనియర్ మరియు ఒకేషనల్ కళాశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు .అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది సంప్రదాయ దుస్తుల్లో ఉత్సాహంగా పాల్గొని బోనాల వేడుకలను వైభవంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో భక్తి, సాంస్కృతిక సందడి నెలకొంది.కార్యక్రమంలో కళాశాల మేనేజ్‌మెంట్ సభ్యులు, అధ్యాపకులు ప్రిన్సిపల్ కొలను శ్రావణ్ రెడ్డి, యాకూబ్, మోయిన్, శైలజ, వీరయ్య, మహేందర్, మల్లేష్, శ్యామ్, రమేష్, సుమలత, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయండి...



**- పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**

**కోరుట్ల**
**ఆగస్టు 12 (వుదయం ప్రతినిధి)**

ఉద్యోగులకు పెన్షనర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ప్రభుత్వం ను డిమాండ్ చేశారు బుధవారం కోరుట్ల డివిజన్ కేంద్రంలో పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఒక్క పైసా భారం పడని డిమాండ్స్ ను సైతం సర్కారు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు ఆగస్టు నెలాఖరులోగా పీఆర్సీ ప్రకటించడం అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం నూతన హెల్త్ కార్డుల జారీ తో సహా తమ అన్ని డిమాండ్లపై నిర్ణయం ప్రకటించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిసి హన్మంత్ రెడ్డి కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం కోశాధికారి ఎన్ లక్ష్మి నారాయణ ఉపాధ్యక్షులు ఎండీ సైఫోద్దీన్ కోరుట్ల కథలాపూర్ మేడిపల్లి మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు

# విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి



**:ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవంలో మాజీ జిల్లా అధ్యక్షుడు నలపరాజు సతీష్ కుమార్**

**చండూరు,**
**ఆగస్టు 12(వుదయం):**

రాష్ట్ర ప్రభుత్వం విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు నలపరాజు సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 91వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన శ్వేతారుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1936 ఆగస్టు 12న లక్నోలోని బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించిన ఏఐఎస్ఎఫ్, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఏకైక మరియు మొట్టమొదటి జాతీయ విద్యార్థి సంఘమని గుర్తుచేశారు. అమరుల త్యాగాల స్ఫూర్తితో విద్యార్థులు విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 95 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసిందని ఆరోపించారు. యూజీసీని నిర్వీర్యం చేస్తూ విశ్వవిద్యాలయాలను కార్పొరేట్, ఆర్ఎస్ఎస్ శక్తులకు అప్పగించేందుకు కుట్రలు చేస్తోందని, నీట్ పరీక్ష విధానాన్ని రద్దు చేసి రాష్ట్రాలకే ఆ అధికారాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని అరికట్టేందుకు ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కురుపాటి పరమేష్, నాయకులు ఇరిగి ప్రవీణ్, జోగేందర్, పల్లె రాజు, నవీన్, క్రాంతి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో వివిధ శాఖలలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

**గంగారం**
**వుదయం ఆగస్టు 11:**

గంగారం మండలం లో విత్తనాల పంపిణీ,సమావేశక ఆజీవిక యోజనా పథకం అమలు తీరును బుదవారం నాడు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ రైతులు ఏజెన్సీ మండలాన్ని ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో 10 రకాల కూరగాయల విత్తనాల కిట్లను (752) మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని నాణ్యమైన పంటలు పండించాలని సూచించారు. సీడ్స్ వేసిన విధానం స్వయంగా పరిశీలించి వారి యొక్క ఆర్థిక సామాజిక స్థితిగతులను స్వయంగా పరిశీలించి వారితో మాట్లాడారు.స్థానిక రైతులు సామాజిక, ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. డిఆర్డిఏ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో వేగవంతంగా జరుగుతున్న 'ఫార్మ్ పాంట్' (రైతు కుంటల) పనులను తనిఖీ చేసి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మండల పరిధిలో అర్హులైన వివిధ పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు అందుతున్న పింఛన్ల పంపిణీ, తదితర అంశాలను తీరును పరిశీలించి, ఏ ఒక్క అర్హుడికి సంక్షేమ పథకాలు దూరం కాకూడదని స్పష్టం చేశారు,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) అకస్మాత్తుగా తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థినులకు అందుతున్న విద్యాబోధన, భోజన వసతి, మరియు పారిశుధ్య పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. విద్యార్థినుల భద్రత, ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు,

ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, ప్రత్యేక అధికారి వెంకటరమణ, ఉద్యానవన శాఖ అధికారి జి.మరియాన్న ఎమ్మార్వో బాలకృష్ణ, ఎంపీడీవో వైష్ణవి, ఆస్పిరేషనల్ బ్లాక్ అధికారి శ్రీనాథ్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సంగయ్య విద్యార్థులకు మార్గదర్శి...

**కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర్ చంద్రశేఖర్**

**కోరుట్ల**
**ఆగస్టు 12 (వుదయం ప్రతినిధి)**

విద్యావేత్త తెలుగు పండితుడు కవి అయ్యప్ప ఆలయ మాజీ అధ్యక్షులు ఆదర్శ విద్యాసంస్థల కరస్పాండెంట్ స్వర్గీయ అల్లె సంగయ్య కేవలం ఉపాధ్యాయుడిగానే కాకుండా తన అద్భుతమైన వ్యక్తిత్వంతో ఎంతో మంది విద్యార్థులను చైతన్య పరిచి విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచారని కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ అన్నారు సంగయ్య 6వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు యాడారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అల్లె సత్యనారాయణ అల్లె సతీష్ రుద్ర వినోద్ ఆనంద్ నారాయణ ముల్క ప్రసాద్ గజం శంకర్ సామల్ల శ్రీనివాస్ వేముల పరందాం నామాల రాకేష్ దగ్గుల నర్సయ్య తాటికొండ జ్ఞానేశ్వర్ ముదుల్కర్ శ్రీనివాస్ చెన్న నరహరి అంజయ్య శ్యామ్ పోశెట్టి తదితరులు పాల్గొన్నారు

# అనుమానంతో హత్య: నిందితుడు రిమాండ్

**సూర్యాపేట ఆగస్టు 12:**
**వుదయం ప్రతినిధి**

పెన్ పహాడ్ మండలం నూర్జహాన్ పేట్ గ్రామంలో అనుమానం కారణంగా భర్త తన భార్యను హత్య చేసిన ఘటన కలకలం రేపింది.ఈ కేసు వివరాలు, అరెస్ట్ వివరాలను సూర్యాపేట రూరల్ సర్కిల్ కార్యాలయంలో సీఐ రాజశేఖర్ మీడియాకు వెల్లడించారు.నేరస్థుడి వివరాలుపేరు: బాణోతు రవి వయస్సు: 40 సంవత్సరాలు వృత్తి: వ్యవసాయం నివాసం: నూర్జహాన్ పేట్ హెచ్/ఓ మొర్సుకుంట తండ, పెన్ పహాడ్ మండలం, సూర్యాపేట జిల్లాపోలీసుల కథనం ప్రకారం గత కొంత కాలంగా నిందితుడు తన భార్య అక్రమ సంబంధం పెట్టుకుందని అనుమానం తో శారీరకంగా, మానసికంగా వేధిస్తుండేవాడు. ఈ అనుమానం పెరగడంతో పలుమార్లు పంచాయతీలు పెట్టుకుని కలిసి ఉన్నప్పటికీ రాత్రి సుమారు 09.00 గంటల వెళ్లి వస్తుండగా, నిందితుడు ఇంటి మూల మలుపు వద్ద ఆమెను బలంగా నెట్టివేయడంతో కిందపడి తల వెనుక భాగాన గాయం అయింది. ఒతటితో ఆగకుండా నిందితుడు మృతురాలి పైకి ఎక్కి చెప్పుల కాళ్లతో మెడ, ఛాతీపై పలుమార్లు తొక్కి తెలిపారు.ఇట్టి కేసులో సూర్యాపేట జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు, డీఎస్పీ పర్యవేక్షణలో సూర్యాపేట రూరల్ సీఐ, పెన్ పహాడ్ ఎస్సై మరియు సిబ్బంది కలిసి బుధవారం నిందితుడు బాణోతు రవిని అతని ఇంటి వద్ద పట్టుకుని అరెస్ట్ చేశారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రాజశేఖర్ వెల్లడించారు.



## జాప్యం లేకుండా పెండింగ్ లో ఉన్న అక్రిడేషన్లు మంజూరు చేయండి



**- టి జే ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్**
**- అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్లు ఇవ్వాలి**
**జిల్లా కలెక్టర్ కు టి జే ఎఫ్ వినతి**

**ఖమ్మం**
**వుదయం బ్యూరో ఆగస్టు 12:**

గతంలో మాదిరిగా ఖమ్మం జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ యధావిధిగా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియలో ఎటువంటి జాప్యం లేకుండా తక్షణమే అక్రిడేషన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కు టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పెద్ద, మీడియం, చిన్న పత్రికలు, చానళ్లు, ఇండిపెండెంట్ జర్నలిస్టులుకు జిల్లా కేంద్రాలలో, మున్సిపాలిటీ కేంద్రాలలో ఉన్న రిపోర్టర్లకు కార్డులు తగ్గించటం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారందరికీ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మాదిరిగానే ప్రస్తుతం నియోజకవర్గాల ఇన్చార్జిలకు జిల్లా కార్డులు ఇవ్వాలని, వారికి రాష్ట్ర స్థాయి బస్సు పాసుల సౌకర్యం కల్పించాలని కోరారు. ఎంప్యానల్ ఉన్న కేబుల్ ఛానల్ కు వెంటనే అక్రిడేషన్ కార్డులు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వివరించారు. పెండింగ్ లో ఉన్న అక్రిడేషన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి కలెక్టర్ స్పందిస్తూ తక్షణమే అక్రిడేషన్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డి పి ఆర్ ఓ గౌస్ ను ఆదేశించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె టిజెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ , యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, భాస్కర్, మందుల ఉపేందర్, హరీష్, మందటి రమణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, సీనియర్ జర్నలిస్ట్ రామిశెట్టి విజేత, అడపాల నాగేందర్, శాస్త్రి, ఫోటోగ్రాఫర్ రాజు, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, అమరవరపు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో రేషన్ మాఫియా దందా!

**డీలర్ల పాత్రపై అనుమానాలు - అధికారుల ఉక్కు పాదం కోసం ప్రజల డిమాండ్**

**కల్లూరు,**
**ఆగస్టు 12 (వుదయం ప్రతినిధి)**



కల్లూరు మండలంలో అక్రమ రేషన్ బియ్యం అమ్మకాలు మరియు భారీ నిల్వలు జోరుగా సాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుతోంది. నిత్యం పేద ప్రజలకు ఉచితంగా అందాల్సిన బియ్యాన్ని, అక్రమార్కులు రేషన్ షాపుల డీలర్లతో కుమ్మక్కై అక్రమంగా కొనుగోలు చేసి, అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ దందాలో రేషన్ డీలర్లే నేరుగా మాఫియాగా వ్యవహరిస్తున్నారా, లేక మాఫియాను ప్రోత్సహిస్తున్నారా అనే అనుమానాలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి.ప్రతి రేషన్ షాపుకు ఒక ముఠా!అందిన సమాచారం మేరకు, కల్లూరు మండల పరిధిలోని ప్రతి రేషన్ షాపుకు దాదాపు నలుగురు సభ్యులతో కూడిన ఒక అక్రమ మాఫియా ముఠా చురుకుగా పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ముఠాలు లబ్ధిదారుల వద్ద నుండి తక్కువ ధరకు బియ్యాన్ని కొనుగోలు చేసి, వాటిని రైస్ మిల్లుల్లో పాలిష్ చేసి ఎక్కువ ధరకు బహిరంగ మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. అదేవిధంగా ఆంధ్ర సరిహద్దు ప్రాంతం కావడంతో కల్లూరు మండలం నుంచి వేలాది టన్నులు అక్రమరేషన్ బియ్యం రాత్రింబగళ్లు తేడా లేకుండా సరిహద్దులు దాటి పోతున్నాయి, ఈ అక్రమ దందాకు సంబంధించి స్థానిక ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేసినా, చర్యలు నామమాత్రంగానే ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వందల టన్నుల అక్రమ నిల్వలు? ఈ అక్రమ రేషన్ బియ్యం దందా వెనుక పెద్ద నెట్‌వర్క్ ఉన్నట్లు అనుమానిస్తున్నారు. రైస్ మిల్లుల్లో, అక్రమంగా నివాస గృహాల్లో, కోళ్ల ఫామ్ లలో దాదాపు వందల టన్నులకు పైగా అక్రమ రేషన్ బియ్యం నిల్వ ఉన్నట్లు సమాచారం. ఈ భారీ నిల్వలను తరలించడానికి కూడా మాఫియా ముఠాలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. సిన్సియర్ అధికారుల రంగప్రవేశం ప్రజల డిమాండ్:ఈ అక్రమ దందాకు చెక్ పెట్టడానికి జిల్లా పోలీసులు, రెవెన్యూ శాఖ, మరియు టాస్క్ ఫోర్స్ అధికారులు సంయుక్తంగా రంగంలోకి దిగాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్,మరియు కల్లూరు ఎస్సై డి. హరిత వంటి సిన్సియర్ అధికారులు ఈ కేసును సీరియస్‌గా తీసుకుని, క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని కోరుతున్నారు. అక్రమ రేషన్ బియ్యం దందాపై ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు తలవంచకుండా, దోషులను గుర్తించి ఉక్కు పాదం మోపాలని, కఠిన శిక్షలు విధించాలని ప్రజలు బలంగా డిమాండ్ చేస్తున్నారు.

స్పందించిన స్థానిక అధికారులు: ఈ విషయంపై స్పందించిన స్థానిక అధికారులు, అక్రమ రేషన్ బియ్యం నిల్వలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలో రైస్ మిల్లులు, కోళ్ల ఫామ్ లు, అనుమానాస్పద నివాసాలపై దాడులు నిర్వహించి, అక్రమ నిల్వలను స్వాధీనం చేసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ అక్రమ దందాలో పాల్గొన్న ఎవరినీ వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

ఈ అక్రమ రేషన్ బియ్యం దందాపై అధికారులు కఠిన చర్యలు తీసుకుని, పేదలకు అందాల్సిన ఆహార భద్రతను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## చండూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్రీడాపోటీలు ప్రారంభం



**చండూరు,**
**ఆగస్టు 12(వుదయం):**

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని చండూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఆటల పోటీలు ఘనంగా ప్రారంభించారు. స్థానిక పాంపాటి పెద్ద హనుమంతు మాణిక్యమ్మల స్మారకార్థం ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాంపాటి కుటుంబ సభ్యులు భాస్కర్, శ్రవణ్ కుమారులు రిబ్బన్ కత్తిరించి పోటీలను ప్రారంభించి విద్యార్థులను ఉత్సాహపరిచారు. పాంపాటి కుటుంబ సభ్యులు బాలాజీ, మధుసూదన్, యాదగిరి, భాస్కర్, విద్యాసాగర్‌లు పాఠశాల విద్యార్థుల కోసం సుమారు రూ. 15 వేల విలువైన బహుమతులను అందజేస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా చండూరుకు చెందిన సముద్రాల కృష్ణయ్య పద్మ దంపతులు మరో రూ. 5 వేల ప్రోత్సాహక బహుమతిని ప్రకటించారు .2003వ సంవత్సరం నుంచి క్రమం తప్పకుండా పాంపాటి కుటుంబీకులు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేస్తూ తమ ఉదారతను చాటుకుంటుండటం గమనార్హం. దాతల సహకారం పట్ల 'మనబడి మన చేయూత' కార్యక్రమ నిర్వాహక ఉపాధ్యాయ బృందం, ప్రధానోపాధ్యాయు లు ఏ. కోటేశ్వర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రోజున పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ప్రోత్సాహానికి సహకరించిన దాతలను ఘనంగా సన్మానించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## సూర్యాపేట స్కానింగ్ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు:జాయింట్ డైరెక్టర్ డా. ఏ రాజేశం

**సూర్యాపేట, ఆగస్టు 12:**
**వుదయం ప్రతినిధి**



పి సి పి ఎన్ డి టి చట్టం, 1994 నిబంధనల* అమలును పరిశీలించేందుకు జాయింట్ డైరెక్టర్ డా. ఏ రాజేశం సూర్యాపేట పట్టణంలోని స్కానింగ్ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్కానింగ్ కేంద్రాల్లో * రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, రికార్డుల నిర్వహణ, ఫారం/ఎఫ్ వివరాలు, స్కానింగ్ కు సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లు, చట్టపరమైన నోటీసుల ప్రదర్శన* తదితరాలను పరిశీలించారు.పి సి పి ఎన్ డి టి చట్టం ప్రకారం లింగ నిర్ధారణ/లింగ ఎంపిక కు సంబంధించిన ఎటువంటి చర్యలు చేపట్టవద్దని స్పష్టం చేశారు. చట్టబద్ధమైన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, ప్రతి స్కానింగ్ కు సంబంధించిన వివరాలను నిబంధనల ప్రకారం తెలుగు భాషలో ప్రదర్శించాలని సూచించారు.పి సి పి ఎన్ డి టి నిబంధనలను ఉల్లంఘించే స్కానింగ్ కేంద్రాలు, వైద్యులు లేదా సంబంధిత వ్యక్తులపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ముఖ్యంగా *ఫారం/ఎఫ్మరియు ఇతర స్కాన్ వివరాల నెలవారీ నివేదికలు* పూర్తిగా, స్పష్టంగా ఇవ్వాలని, స్కానింగ్ కేంద్రం జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా కలిగి ఉండాలని అన్నారు.ప్రజల్లో లింగ సమానత్వం, ఆడ శిశువు సంరక్షణ మరియు గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ/లింగ ఎంపిక నిషేధంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి స్కానింగ్ కేంద్ర నిర్వాహకులు మరియు వైద్యులపై ఉందని తెలిపారు.పాల్గొన్నవారుఈ ఆకస్మిక తనిఖీల్లో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా పండెం వెంకట రమణ, పి సి పి ఎన్ డి టి లీగల్ అధికారి డా నాజియా తబస్సుమ్, డి ఆర్ ఏ నోడల్ అధికారి వి.సంజీవ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆరేళ్ల వేదనకు ముగింపు.. ఇడమయ్యకు 'న్యాయం' అండ

**- మంచానికే పరిమితమైన గిరిజనుడికి రూ.లక్ష విలువైన బ్యాటరీ వీల్‌చైర్**

**చర్ల, ఆగస్టు 12:**
**(వుదయం ప్రతినిధి)**



విధి వంచించిన ఓ నిరుపేద గిరిజన కుటుంబానికి న్యాయవ్యవస్థ, అధికార యంత్రాంగం మానవతా దృక్పథంతో అండగా నిలిచింది. ఆరేళ్ల క్రితం విద్యుత్ ప్రమాదంలో రెండు చేతులు, రెండు కాళ్లు కోల్పోయి మంచానికే పరిమితమైన బక్కచింతలపాడు గ్రామానికి చెందిన మడకం ఇడమయ్యకు తాజాగా సహాయం అందింది.కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఇడమయ్య ఆరేళ్ల క్రితం పనిలో భాగంగా ఇనుప రాడ్లు పట్టుకుని పని చేస్తుండగా విద్యుత్ వైర్లు తగలడంతో తీవ్ర విద్యుత్ ఘాతానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో రెండు చేతులు, రెండు కాళ్లు కోల్పోయి అప్పటి నుంచి కదల్లేని స్థితిలో మంచానికే పరిమితమయ్యాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితి కూడా దయనీయంగా మారింది.ఇడమయ్య పరిస్థితిని తెలుసుకున్న అడ్వకేట్ చల్లా శివకృష్ణ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. బాధితుడి దుస్థితిని భద్రాచలం జుడీషియల్ మేజిస్ట్రేట్ వి. శివ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మేజిస్ట్రేట్, భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ తో మాట్లాడి బాధితుడికి తక్షణ సహాయం అందేలా చర్యలు చేపట్టారు.

ఈ క్రమంలో ఇడమయ్య స్వేచ్ఛగా కదిలేందుకు రూ.లక్ష విలువైన అధునాతన బ్యాటరీ వీల్‌చైర్‌ను మంజూరు చేయించి బుధవారం బాధితుడికి అందజేశారు. అలాగే ఇడమయ్య కుటుంబం స్వయం సమృద్ధి సాధించేందుకు చిన్న దుకాణం ఏర్పాటు చేసుకునే నిమిత్తం రూ.50 వేల ఆర్థిక సాయం అందజేస్తామని ఐటీడీఏ పీవో రాహుల్ ప్రకటించారు. సుమారు నాలుగేళ్లుగా నిలిచిపోయిన దివ్యాంగుల పింఛన్‌ను త్వరితగతిన మంజూరు చేసి, ఇకపై క్రమం తప్పకుండా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

న్యాయవ్యవస్థ, ఐటీడీఏ అధికారులు కలిసి అందించిన ఈ మానవతా సహాయం ఇడమయ్య కుటుంబంలో కొత్త ఆశలు నింపింది. జుడీషియల్ మేజిస్ట్రేట్ వి. శివ నాయక్ చొరవను, అడ్వకేట్ చల్లా శివకృష్ణ సేవా నిరతిని, ఐటీడీఏ పీవో రాహుల్ స్పందనను స్థానిక సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, ఐటీడీఏ సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

# పీఆర్సీ వెంటనే అమలు చేయాలి



**చర్ల,**
**ఆగస్టు 12:(వుదయం ప్రతినిధి)**

ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పీఆర్సీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్‌కు మెమొరాండం అందజేశారు.ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. మురళీమోహన్, ఏటీఎఫ్ నాయకులు పి. నాగేశ్వరరావు, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు వి. బాలకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 7న పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపామని, 12, 13 తేదీల్లో మండల కేంద్రాల్లో తహసీల్దార్లకు మెమొరాండాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ నెల 19న జిల్లా కేంద్రాల్లో ధర్నా, 29న రాష్ట్ర కేంద్రంలో ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యోగుల పరిస్థితి "పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు" మారిందని విమర్శించారు. గత ప్రభుత్వం 22 నెలల పీఆర్సీని ఎగ్గొడితే, ప్రస్తుత ప్రభుత్వానికి 37 నెలలు గడిచినా పీఆర్సీ ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పీఆర్సీ నివేదికను తీసుకొచ్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ఈహెచ్‌ఎస్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు కేవలం ఉపాధ్యాయుల సమస్యలు మాత్రమే కాదని, అవి విద్యారంగం, విద్యార్థుల సమస్యలతో ముడిపడి ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ప్రజలు, జెన్‌జీ కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ముఖ్యమంత్రి 27 వేల పాఠశాలలను 4 వేలకు తగ్గిస్తామని చెబుతున్నారని, దీని వల్ల ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో పాఠశాలలు మూతపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేజీబీవీ, ఎస్ఎస్ఏ ఉద్యోగులు 20 ఏళ్లుగా వెట్టిచాకిరీ చేస్తున్నారని, వారికి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏటీఎఫ్ నాయకులు పి. నాగేశ్వరరావుతో పాటు టీఎస్‌యూటీఎఫ్ నాయకులు వి. బాలకృష్ణ, వసంత, పి. రాధ, టి. జలంధర్, సావిత్రి, యడమరాజు, హిమగిరి, ఎస్. బాలకృష్ణ, బి. సర్వేశ్వరరావు, ప్రదీప్, చిట్టిబాబు, రామారావు, పంతులు, జయప్రకాష్, రవి, స్వర్ణలత, ప్రవల్లిక, అమ్మాజి, సమ్మక్క, సుజాత, వరలక్ష్మి, కృష్ణయ్య, వీర్రాజు, తాటి నరసింహారావు, జయలక్ష్మి, లక్ష్మీదేవి, పద్మావతి, హరిబాబు, రవికిషోర్ తదితరులు పాల్గొన్నారు. టాప్రా నాయకులు పి. నరసింహారావు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరిన ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ

**తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసిన ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ**

**సూర్యాపేట, ఆగస్టు 12:**
**వుదయం ప్రతినిధి**



ఉద్యోగ, ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యుఎస్‌పిసి సూర్యాపేట మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సూర్యాపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసి ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. వినతి పత్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన పలు సమస్యలను ప్రస్తావించారు. పెండింగ్‌లో ఉన్న డిఏ, పిఆర్‌సి బకాయిలు, ఉద్యోగోన్నతులు, బదిలీలు, పదోన్నతుల కల్పన, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ వంటి అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.పాఠశాలల్లో తీవ్రంగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను భర్తీ చేయాలని, విద్యారంగానికి తగిన బడ్జెట్ కేటాయింపులు చేయాలని, విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాన్ని నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే రాబోయే రోజుల్లో యుఎస్‌పిసి ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బండారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. డిపిఎఫ్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి బిక్షం, టిపిటిఎఫ్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న, డిఎస్‌యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి రమేష్, టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సిరగాని యాకయ్య, డిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ మన్నూరి నాగన్న తో పాటు ఆనంద్, రాఘవులు, పోతురాజు నరసయ్య, సైదా నాయక్, వీరారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి భవనం వేరే స్థలంలో నిర్మాణం చేపట్టాలి

**అనంతగిరి**
**ఆగస్టు 12 వుదయం**



మండలంలోని మొగలాయికోట గ్రామంలో పశువులు, గొర్రెలు, మేకలు, ఇతర మూగజీవాలకు ఆశ్రయంగా ఉన్న బందెల దొడ్డి స్థలాన్ని ఇతర అవసరాలకు వినియోగించవద్దని గ్రామస్తులు కోరారు. గత 80 ఏళ్లుగా బందెల దొడ్డిగా వినియోగిస్తున్న ఈ స్థలంలో శ్రీ శక్తి భవనం నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నారని, ఇందులో భాగంగా పశువుల కోసం గ్రామస్తులు ఏర్పాటు చేసిన స్టాండ్‌ను తొలగిస్తున్నారని తెలిపారు. గ్రామంలోని పశువులు, గొర్రెలు, మేకలు, ఇతర జంతువుల కోసం తమ తండ్రి గాయం వెంకట్‌రెడ్డి ఈ స్థలాన్ని దానంగా ఇచ్చారని ఆయన కుమారుడు గాయం అప్పిరెడ్డి తెలిపారు. దానం చేసిన స్థలాన్ని బందెల దొడ్డికే వినియోగించాలని, ఇతర నిర్మాణాలు చేపట్టడం సరికాదన్నారు. ఇటీవల గ్రామానికి చెందిన ఆంబోతు మృతి చెందగా ఇదే స్థలంలో ఖననం చేశామని గుర్తు చేశారు. బందెల దొడ్డి స్థలాన్ని ఇతర అవసరాలకు వినియోగించే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. దాతల మనోభావాలను దెబ్బతీసేలా నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్తులో ప్రభుత్వ అవసరాలకు స్థలాలు ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రారని అప్పిరెడ్డి అన్నారు.ఇదే స్థలంలో ఇతర ఏ నిర్మాణాలు జరిపినా సహించేది లేదని,అవసరమైతే కుటుంబంతో సహా నిరాహార దీక్షకు దిగుతామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ మేరకు గ్రామస్తులు సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని పంచాయతీ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లుకు అందజేశారు.అంతేకాకుండా ఇన్చార్జి ఎంపీడీవో షేక్ సుష్మ,పంచాయతీరాజ్ ఏఈ,డీఈ లకు సోషల్ మీడియా ద్వారా సమాచారం అందించినట్లు వారు తెలిపారు.

స్థలం కొరతతోనే స్త్రీశక్తి భవనానికి తీర్మానం..ఎంపీడీవో సుష్మ...ఇదే విషయమై ఇన్‌చార్జి ఎంపీడీవో సుష్మను వివరణ కోరగా.. గ్రామానికి చెందిన వెంకటరెడ్డి స్థలాన్ని గ్రామపంచాయతీకి దానం చేసిన విషయం వాస్తవమేనని తెలిపారు. అయితే ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గ్రామంలో స్థలం కొరత ఉండటంతో ప్రస్తుతం వినియోగంలో లేని బందెల దొడ్డి స్థలాన్ని స్త్రీశక్తి భవనానికి వినియోగించేందుకు తీర్మానం చేసినట్లు ఆమె స్పష్టం చేశారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడింది ఎంప్లాయిస్ యూనియనే.

**ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఈదురు వెంకన్న.**

**మధిర,**
**ఆగస్టు 12 వుదయం ప్రతినిధి:**

ఉద్యోగ భద్రత సాధించాలన్నా,బిడబ్ల్యుఎస్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నా,కార్మికుల హక్కులను కాపాడుకోవాలన్నా, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్నా ఎంప్లాయిస్ యూనియన్‌కు భారీ మెజార్టీతో మద్దతు ఇవ్వాలని టీజీఎస్ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఈదురు వెంకన్న కార్మికులకు పిలుపునిచ్చారు. ఖమ్మం రీజియన్ పర్యటనలో భాగంగా బుధవారం కామ్రేడ్ ఈదురు వెంకన్న మధిర డిపోను సందర్శించారు.ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ మధిర డిపో కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు కార్మికులు ఘన స్వాగతం పలికారు. సుమారు 150 మంది కార్మికులతో మధిర ఆర్వి కాంప్లెక్స్ చౌరస్తా నుంచి మధిర డిపో వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.డిపోలోని వివిధ సెక్షన్లలో పర్యటిస్తూ కార్మికులను కలిసి యూనియన్ కార్యక్రమాలు, భవిష్యత్ పోరాటాలపై ప్రచారం నిర్వహించారు. ఎంప్లాయిస్ యూనియన్ మధిర డిపో ఆధ్వర్యంలో మినీ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి కామ్రేడ్ ఈదురు వెంకన్న మాట్లాడుతూ కార్మికుల ఉద్యోగ భద్రత, హక్కులు,సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్నది ఎంప్లాయిస్ యూనియన్ మాత్రమే. కార్మికుల సమస్యల పరిష్కారానికి గుర్తింపు పొందిన బలమైన యూనియన్ అవసరం. అందుకే రాబోయే గుర్తింపు ఎన్నికల్లో బస్సు గుర్తుపై ఓటు వేసి ఎంప్లాయిస్ యూనియన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, ఉద్యోగ భద్రత కల్పించడం, బిడబ్ల్యుఎస్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడం, కార్మికుల హక్కులను పరిరక్షించడం, పని భారాలు తగ్గించడం,మహిళా కార్మికులరక్షణ, వంటి ప్రధాన డిమాండ్ల సాధన కోసం ఎంప్లాయిస్ యూనియన్ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ ఘన విజయం సాధిస్తే కార్మికుల హక్కుల సాధన కోసం మరింత బలమైన పోరాటాలు నిర్వహించడంతో పాటు, యాజమాన్యంతో చర్చల్లో కార్మికుల గొంతుకగా కీలక పాత్ర పోషించే అవకాశం లభిస్తుందని అన్నారు.ఈ సమావేశంలో సిపిఐ నాయకులు బెజవాడ రవిబాబు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ఎర్రజెండా ఆధ్వర్యంలోని కార్మిక సంఘాలు నిరంతరం పోరాటాలు సాగిస్తున్నాయని, కార్మిక వర్గం ఐక్యంగా నిలిచి హక్కుల పరిరక్షణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పాటి అప్పారావు, రీజియన్ అధ్యక్షులు బి.ఎస్.రెడ్డి, రీజియన్ కార్యదర్శి పిల్లి రమేష్,రాష్ట్ర నాయకులు తిమ్మినేని రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలుకె. అరుణకుమారి, సహాయ కార్యదర్శి ముదిశెట్టి రామచంద్రరావుమధిర డిపో అధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, కార్యదర్శి షేక్ నాగుల్ మీరా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో డీఎంహెచ్ఓ తనిఖీ

**రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి: డాక్టర్ తుకారాం రాథోడ్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**ఆగస్టు 12 (వుదయం ప్రతినిధి)**

సింగరేణి ప్రధాన ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించిన ఆయన, రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, వైద్య సిబ్బంది పనితీరుపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పిల్లల వార్డు, ప్రసూతి వార్డు, శస్త్ర చికిత్స వార్డు, ఐసీయూ, పురుషుల వార్డు, ఆపరేషన్ థియేటర్, ఎక్స్‌రే విభాగం, టీకాల విభాగం తదితర విభాగాలను సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. వివిధ వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై నేరుగా ఆరా తీశారు.ఆసు పత్రిలో వైద్య సేవల నాణ్యత, పారిశుధ్యం, రోగులకు అందుబాటులో ఉన్న మౌలిక వసతులపై సంబంధిత అధికారులతో డీఎంహెచ్ఓ చర్చించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్యులు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ముఖ్యంగా అత్యవసర వైద్య సేవలు, ప్రసూతి-శిశు వైద్యం, శస్త్రచికిత్సలు తదితర విభాగాల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని డాక్టర్ తుకారాం రాథోడ్ ఆదేశించారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ తనిఖీలో సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, డాక్టర్ ప్రతాప్, ప్రోగ్రాం ఆఫీసర్ నాగభూషణం, రాం ప్రసాద్‌తో పాటు సింగరేణి ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్టినరోజు నాడు దాతృత్వం చాటిన యువకుడు..



**ఇల్లందు,**
**ఆగస్టు 12 వుదయం**

ఇల్లందు కోర్టు ఏరియాకి చెందిన శివ అనే యువకుడు తన పుట్టినరోజును పేదలు,వృద్ధులు యాచకుల నడుమ జరుపుకోవడం జరిగింది అనంతరం వారికి భోజన ఏర్పాటు చేయడం జరిగింది ఈమెరకు ఆయన మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలను వృధా ఖర్చులు చేయకుండా పేదవాడికి ఉపయోగపడేలా యువత చూడాలని ఆయన అన్నారు

# సీఎస్ఆర్ నిధులతో మౌలిక వసతుల అభివృద్ధికి కేటీపీఎస్ సహకారం




రూ.95.90 లక్షల తుది విడత నిధుల చెక్కును కలెక్టర్ అంకిత్‌కు అందజేత

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 12 (వుదయం ప్రతినిధి)భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మౌలిక వసతుల అభివృద్ధికి కేటీపీఎస్-7వ దశ సీఎస్ఆర్ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి రూ.95,90,802ల మూడో, తుది విడత నిధుల చెక్కును కేటీపీఎస్-7వ దశ చీఫ్ ఇంజినీర్ బి. శివరామ్‌రెడ్డి జిల్లా కలెక్టర్ అంకిత్‌కు అందజేశారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కేటీపీఎస్ సివిల్ విభాగం సూపరింటెండింగ్ ఇంజినీర్ యు. గోపతి పాల్గొన్నారు.కేటీపీఎస్ సీఎస్ఆర్ నిధులతో పాల్వంచ పట్టణంలోని ఇందిరానగర్ నుంచి గిరిజన ప్రాంతమైన జగన్నాధపురం వరకు కేంద్ర లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో పాటు, పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి మండలాల్లోని వివిధ గ్రామపంచాయతీల పరిధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులను చేపడుతున్నారు. ఈ అభివృద్ధి పనుల కోసం మొత్తం రూ.2,39,70,802 నిధులను కేటాయించారు.ఇప్పటికే రెండు విడతల్లో నిధులు విడుదల కాగా, తాజాగా రూ.95,90,802ల మూడో, తుది విడత నిధులను విడుదల చేశారు. ఈ మేరకు నిధుల చెక్కును కేటీపీఎస్ అధికారులు కలెక్టర్ అంకిత్‌కు అందజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, సీఎస్ఆర్ నిధులతో చేపడుతున్న కేంద్ర లైటింగ్, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు ఆయా ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు దోహదపడతాయని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు సీఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా స్థానిక ప్రాంతాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సీఎస్ఆర్ నిధులను వినియోగిస్తూ మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.కేటీపీఎస్-7వ దశ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ అభివృద్ధి పనులు పూర్తయితే పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి మండలాల పరిధిలోని ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ సదుపాయాలతో పాటు విద్యుత్ వెలుగులు అందుబాటులోకి రానున్నాయి. తద్వారా ఆయా ప్రాంతాల అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు మరింత దోహదపడనున్నాయి.

# నశా ముక్తి ప్రతిజ్ఞా మహోద్యమానికి శ్రీకారం




**చైతన్య వంతమైన పౌరులతో బలమైన సమాజం. సింగరేణి జీఎం వెంకటాచారి**

**సత్తుపల్లి**
**ఆగస్టు 12 (వుదయం ప్రతినిధి)**

మాదక ద్రవ్య రహిత భారతదేశం కార్యక్రమంలో భాగంగా బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన వ్యసన ముక్తి ప్రతిజ్ఞా మహోద్యమాన్ని సత్తుపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ వెంకటాచారి బుధవారం ప్రారంభించారుబ్రహ్మకుమారీస్ సత్తుపల్లి శాఖ ఇన్‌చార్జి రాధిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలు, బ్యానర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వికసిత్ భారత్ దిశగా బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు. ఆగస్టు 20 లోగా దేశవ్యాప్తంగా పది కోట్ల మందితో వ్యసన ముక్తి ప్రతిజ్ఞ చేయించేందుకు చేపడుతున్న మహోద్యమం అభినందనీయమన్నారు.చైతన్యవంతమైన పౌరులతోనే బలమైన సమాజం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు.చెడు వ్యసనాలకు, మద్యపానానికి దూరంగా ఉంటూ ఆనందకరమైన, ఆరోగ్యకరమైన జీవనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మాదక ద్రవ్య రహిత భారతదేశ నిర్మాణమే మనందరి ధ్యేయం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

బ్రహ్మకుమారీస్ సత్తుపల్లి శాఖ నిర్వాహకురాలు రాధిక మాట్లాడుతూ, చిన్న వయస్సు నుంచే వ్యసనాలకు దూరంగా ఉంటూ ప్రేమ, కరుణ, సేవాభావం, నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, వివిధ కార్యాలయాల్లో వికసిత్ భారత్‌లో భాగంగా వ్యసన విముక్తి ప్రతిజ్ఞా మహోద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మాదక ద్రవ్య రహిత, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే ఆశయంతో దేశవ్యాప్తంగా బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతున్నట్లు ఆమె పేర్కొన్నారు.

కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సత్తుపల్లి శాఖ బాధ్యులు వరప్రసాద్, ప్రమీల, నరసింహులు, వెంకట్రావు , ప్రైవేట్ విద్యా సంస్థల సంఘం సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు ఎస్ ఓ టు జిఎం బొల్లం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటాచారిని సత్కరించారు,

# బీసీల రాజ్యం కోసం బీసీలంతా ఏకం కావాలి..



**రాజ్యాధికారం సాధించడమే బీసీలకు ఏకైక మార్గం: తాటిపాముల వెంకట్రాములు**

**రాయపర్తి,**
**ఆగస్టు 12 (వుదయం ప్రతినిధి):**

బీసీల రాజ్యం సాధించాలంటే బీసీలంతా రాజకీయాలకతీతంగా ఏకం కావాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. బుధవారం రాయపర్తి మండల కేంద్రంలోని అంగడి సెంటర్‌లో మచ్చ కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించిన మండల మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం మాట్లాడుతూ బీసీలు కులాల వారీగా, రాజకీయంగా చీలిపోవడం వల్లే అగ్రవర్ణాలు అధికారంలోకి రాగలుగుతున్నాయని వెంకట్రాములు అన్నారు.చట్టసభల్లో అగ్రవర్ణాలకు అనుకూలమైన విధానాలను రూపొందించి అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉచిత పథకాలను ఎరగా చూపిస్తూ, సమాజంలో 80 శాతంగా ఉన్న ఈ వర్గాలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు దక్కకుండా చేస్తున్నారని విమర్శించారు.ప్రైవేటీకరణ పేరుతో విద్య, వైద్యం, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పగించడం వల్ల బీసీలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. బీసీల జీవితాల్లో మార్పు రావాలంటే సహజ మిత్రులైన ఎస్సీ, ఎస్టీలను కలుపుకొని రాజ్యాధికారం సాధించడమే ఏకైక మార్గమని స్పష్టం చేశారు.చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ రాయపర్తి మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో గ్రామ కమిటీలను నిర్మించి, సభ్యత్వ నమోదును విస్తృతంగా చేపట్టి బీసీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.నూతనంగా ఏర్పడిన మండల కమిటీ నిర్మాణాత్మకంగా పనిచేయాలని, అగ్రవర్ణాల ద్వారా వచ్చే చీలికలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సమావేశంలో మండలంలోని 15 గ్రామాల నుంచి సుమారు 80 మంది పాల్గొన్నారు. మండల కమిటీ గౌరవ అధ్యక్షులుగా గజవెల్లి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పుల్ల ఎల్లగౌడ్, అధ్యక్షులుగా రావుల అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా మచ్చా కుమారస్వామి, డిప్యూటీ జనరల్ సెక్రటరీలుగా బొట్ల శ్రీనివాస్, జంగిలి నరేష్, కార్యదర్శులుగా చిట్యాల వెంకటేశ్వర్లు, మెరుగు రమేష్, మెరుగు రంజిత్, పులి సోమన్న, గాజూయాకయ్య, మోకాటి బిక్షపతి, ఆవునూరు ఎల్లయ్య, కోశాధికారిగా పాము మనోహర్ ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా నలమాస సారయ్య, గొల్లపల్లి సదాశివ, దొంతరబోయిన సోమయ్య, మాచర్ల సోమనారాయణ, పెద్దోజు వీరబ్రహ్మం, నందనబోయిన యాకయ్య, కుక్కల భాస్కర్, దేశబోయిన ఉపేందర్, తాళ్లపల్లి రాజు; సభ్యులుగా రాచకొండ సోమయ్య, గజవెల్లి నరసింహారావు, గడ్డం ఏకాంబరం, కంచర్ల బిక్షపతి, బైకాని గణేష్, శాస్త్రబోయిన యాకయ్య, గజవల్లి బిక్షపతి ఎన్నికయ్యారు. అడ్వైజరీ కమిటీ సభ్యులుగా ఎనగందుల శ్యాంసుందర్, వడ్లకొండ రవిగౌడ్ ఎన్నికయ్యారు

# మహబూబాబాద్ జిల్లా హకా డీలర్ ల ఏకగ్రీవ ఎన్నిక

**తొర్రూరు**
**ఆగస్టు 12 (వుదయం ప్రతినిధి):**

మహబూబాబాద్ జిల్లా హకా డీలర్ల ఎన్నికలను బుధవారం హకా వరంగల్ కార్యాలయం నందు ఎన్నికలు నిర్వహించారు. మహబూబాద్ జిల్లాలో ఎన్నికల సమయంలో ఎవరు పోటీకి రాకపోవడంతో వచ్చిన పదవులకు అధికారులు వారందరినీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎన్నికైన వారిలో అధ్యక్ష పదవిలో గుర్తురు గ్రామానికి చెందిన పెంతల రమాకాంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు. వీడితోపాటు మిగతా కార్యవర్గ సభ్యులను కూడా ఎంపిక చేశారు. 2. ప్రధాన కార్యదర్శిగా బుర్ర సతీష్ (హకా బయ్యారం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని అధికారులు ప్రకటించారు.3.. ప్రధాన కోశాధికారిగా మంచిర్ల సురేష్ (హకా పెద్ద వంగర). ఎంపికయ్యారు.కార్యవర్గ సభ్యుల పేర్లు. సిహెచ్ , రవీందర్.బి ,జంపయ్య. వై, మధు. సిహెచ్, రవి కిరణ్. జీ ,వినయ్ కుమార్. జి ,జగన్.బి, రాజు. ఎం. మోహన్. ఈ .శ్రీనివాస్. ఎం .రాజు. పి .రామ్. పి .సురేష్. 12 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. హకా అధ్యక్ష పదవికి ఎన్నికైన రమాకాంత రెడ్డితో పాటు, ప్రధాన కార్యదర్శి బుర్ర సతీష్, కోశాధికారి ఎం సురేష్ వీరు ఎవరు మా మీద నమ్మకంతో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎంపిక చేసినందుకు పేరు పేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యవర్గానికి అన్నింటిలో ముందుండి ఎవరికి ఏ సమస్య వచ్చినా బేధాభిప్రాయాలు లేకుండా అన్ని సమస్యలను పరిష్కరించేందుకు ముందుంటామని పేర్కొన్నారు.



# టిడిపి కార్యకర్తకు ఐదు లక్షల బీమా పరిహారం అందచేసిన వాసిరెడ్డి రామనాథం



**మధిర ,**
**ఆగస్టు 12, వుదయం ప్రతినిధి:**

మధిర మండలం, మాటూర్ పేట గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త మాదాల నారాయణరావు సతీమణి మాదాల రమ ఖమ్మంలోని వారి నివాసంలో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడి మృతి చెందిన విషయం తెలిసిందే కాగా మృతురాలికి టీడీపీ సభ్యత్వం నమోదు అయి ఉండడంతో టీడీపీ సభ్యత్వ ప్రమాద బీమా నుండి బాధిత కుటుంబానికి ఐదు లక్షల బీమా పరిహారం పార్టీ అధినాయకత్వం మంజూరు చేసింది కాగా పార్టీ ప్రమాద బీమాకు లబ్ధిదారులు దరఖాస్తు చేసిన నాటి నుండి ఖమ్మం పార్లమెంటరీ పార్టీ కన్వీనర్ డా.వాసిరెడ్డి రామనాథం ప్రత్యేక చొరవ తీసుకుని తెలంగాణ రాష్ట్ర పార్టీ నాయకత్వంతో మాట్లాడి లబ్ధిదారునికి ప్రమాద బీమా నుండి సహాయం అందేలా కృషి చేశారు నేడు ఆ భీమా డబ్బులు లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాలో జమ కావడం తో టీడీపీ అధినాయకత్వానికి అలానే వారికి అండగా నిలిచిన డా.వాసిరెడ్డి రామనాథంకి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు తో ఇన్స్యూరెన్స్ ఏర్పాటు చేసి టీడీపీ కుటుంబాలకు భరోసా కల్పిస్తున్న పార్టీ జాతీయ అధ్యక్షుడు,ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి, తెలంగాణ రాష్ట్ర పార్టీ నాయకత్వానికి డా.వాసిరెడ్డి రామనాథం ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# వంగవీడు,రాయన్నపేట బీటీ రోడ్డు పనులను పరిశీలించిన పారుపల్లి విజయ్‌కుమార్.



**మధిర,**
**ఆగస్టు 12, వుదయం ప్రతినిధి:**

మధిర నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మరియు విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క చేస్తున్న కృషి ఫలితంగా మధిర నియోజకవర్గం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్‌కుమార్‌అన్నారు.వంగవీడు,రాయన్నపేట బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామానికి నాణ్యమైన బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు.వంగవీటి నుంచి రాయన్నపేట వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి, వైరా నదిపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.33 కోట్ల భారీ నిధులు మంజూరు చేసి, పనులను వేగవంతం చేయడం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవకు నిదర్శనమన్నారు.రోడ్డు నిర్మాణం పూర్తయితే ఖమ్మం వెళ్ళటానికి అనేక గ్రామాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతో పాటు రైతులు, విద్యార్థులు, వ్యాపారులు ఎంతో ప్రయోజనం పొందుతారని తెలిపారు.గత పాలనలో సంవత్సరాల తరబడి పరిష్కారం కాని సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తోందన్నారు.మాటల్లో కాకుండా చేతల్లో అభివృద్ధి చేసి చూపిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విజయ్‌కుమార్ పేర్కొన్నారు.మధిర నియోజకవర్గానికి భారీగా నిధులు తీసుకువస్తూ రోడ్లు,డ్రైనేజీ, విద్య, వైద్యం ,తాగునీరు,పట్టణ అభివృద్ధి వంటి అన్ని రంగాల్లో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్న భట్టి విక్రమార్కకి మధిర ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మధిర అభివృద్ధి కోసం భట్టి విక్రమార్క నిరంతరం శ్రమిస్తున్నారు. నియోజకవర్గానికి నిధులు తీసుకురావడమే కాకుండా పనులు క్షేత్రస్థాయిలో జరిగేలా చొరవ చూపుతున్నారు.రాబోయే రోజుల్లో మధిర నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా నిలుస్తుందని విజయ్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు గ్రామ సర్పంచ్ సిద్ధిపోగు ప్రసాద్,మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఓబుల లక్ష్మారెడ్డి, ఐలూరి జనార్దన్ రెడ్డి,బండి వెంకటేశ్వర్లు,దర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ సి , 6 డి ఏ లు , పెండింగ్ బిల్లులు ,సీపీఎస్ రద్దు,సాధనకై

**ఉపాధ్యాయ సంఘాల ఆందోళన**

**సత్తుపల్లి**
**ఆగస్టు 12 ( వుదయం ప్రతినిధి )**

వేంసూరు మండలంలోని వేంసూర్ ఉన్నత పాఠశాలలోటిపిటిఎఫ్ జిల్లా నాయకులు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు ఒక మాట వచ్చిన తర్వాత మరొక మాట, మాట్లాడుతూ ప్రభుత్వం కాలం వెళ్ళ బుచ్చుతోందని, టీపీటీఫ్ జిల్లా నాయకులు టి వెంగళరావు ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులను చైతన్యవంతం చేయుటకు వేంసూరు మండలంలో వివిధ పాఠశాలల్లో సందర్శిస్తూ వారు మాట్లాడారు.ధరల పెరుగుదలకు అనుగుణంగా పెంచాల్సిన పి ఆర్ సి ,డి ఏ లను, ఇవ్వకపోవడం వలన, ప్రతి ఉద్యోగి కనీసం 20 నుండి 30 వేల రూపాయలు ప్రతినెల నష్టపోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని, పెన్షనర్లు అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

హెల్త్ కార్డుల కొరకు మూడు నెలలుగా ఉద్యోగుల జీతాల నుండి కోత పెట్టినప్పటికీ, అమలు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. సమస్యల సాధన కోసం యూఎస్పీసీ ఆధ్వర్యంలో పాఠశాల , మండల , జిల్లా , రాష్ట్రస్థాయల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుందని , ఈనెల 19న జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా ఉంటుందని,చివరిగా చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని కూడా చేపడుతుందని, నాయకులు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగుల పెన్షనర్ల ఉసురు తీసుకోకుండా తక్షణమే సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జి మల్లయ్య బి . వీరబాబు,బెజవాడ శ్రీనివాసరావు, మండలం అధ్యక్షులు జి. రామకృష్ణ ప్రధాన కార్యదర్శి డి. శ్రీకాంత్, పి నాగేశ్వరరావు, ఎన్ పకీర్,టీ. ముత్తారావు, జి. శ్రీకాంత్ తదితరులు పాల్గున్నారు.

# ఇజ్రాయెల్ పట్టణ నీటి నిర్వహణ విధానాలు స్ఫూర్తిదాయకం



**– జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్**

**హనుమకొండ,**
**ఆగస్టు 12 (వుదయం జిల్లా ప్రతినిధి)**

పట్టణాల్లో నీటి భద్రతను బలోపేతం చేయడంతో పాటు నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడంలో ఇజ్రాయెల్ అనుసరిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న విధానాలు, సమర్థవంతమైన పాలనా వ్యవస్థలు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు.కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుంచి 8వ తేదీ వరకు ఇజ్రాయెల్‌లోని వివిధ నగరాల్లో అర్బన్ వాటర్ మేనేజ్‌మెంట్‌పై నిర్వహించిన అధ్యయన పర్యటనలో కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్‌లో పట్టణ నీటి నిర్వహణ, నీటి సంరక్షణ, మురుగునీటి శుద్ధి, పునర్వినియోగం, నీటి మౌలిక వసతుల నిర్వహణ వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నీటి కొరతను సవాలుగా కాకుండా సాంకేతికత, ఆవిష్కరణలు, సమర్థవంతమైన పాలన ద్వారా అవకాశంగా మార్చుకోవడంలో ఇజ్రాయెల్ అనుభవాలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. సముద్రపు నీటిని శుద్ధి చేసి వినియోగించడం, శుద్ధి చేసిన మురుగునీటిని దాదాపు 90 శాతం వరకు వ్యవసాయ అవసరాలకు పునర్వినియోగించడం, GIS ఆధారిత నీటి మౌలిక వసతుల మ్యాపింగ్, నాన్‌రెవెన్యూ వాటర్ (NRW)ను 5 శాతం కంటే తక్కువ స్థాయిలో నియంత్రించడం వంటి విధానాలు పట్టణ నీటి నిర్వహణలో ఇజ్రాయెల్ సాధించిన పురోగతికి నిదర్శనమని తెలిపారు.అదేవిధంగా నదుల పునరుజ్జీవనం, పట్టణ జల వనరుల పరిరక్షణ, నీటి నాణ్యత పర్యవేక్షణ, ఎడారీకరణ నివారణకు చేపడుతున్న పరిశోధనలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నీటి నిర్వహణలో విస్తృతంగా వినియోగిస్తున్న తీరును అధ్యయనం చేసినట్లు తెలిపారు.

అధ్యయన పర్యటనలో భాగంగా ఇజ్రాయెల్‌లో భారత రాయబారి శ్రీ జె.పి. సింగ్‌ను కలుసుకుని భారత్-ఇజ్రాయెల్ సహకారం, ముఖ్యంగా పట్టణ నీటి నిర్వహణ రంగంలో ఇరు దేశాల మధ్య ఉన్న అవకాశాలు, అనుభవాలపై ఆయన నుంచి విలువైన సూచనలు, అభిప్రాయాలను తెలుసుకున్నట్లు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు.ఈ అధ్యయన పర్యటన ద్వారా పొందిన అనుభవాలు వరంగల్ నగర అండర్‌గ్రౌండ్ సీవరేజ్ సిస్టమ్ (UGSS), తాగునీటి సరఫరా వ్యవస్థ బలోపేతం, GIS ఆధారిత నీటి మౌలిక వసతుల నిర్వహణ, నాన్‌రెవెన్యూ వాటర్ తగ్గింపు, శుద్ధి చేసిన మురుగునీటి పునర్వినియోగం, పట్టణ చెరువులు, కుంటలు, ఇతర జల వనరుల పునరుద్ధరణ వంటి కార్యక్రమాల్లో ఎంతో ఉపయోగపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ అధ్యయన పర్యటనలో ఖమ్మం జిల్లా కలెక్టర్‌తో పాటు ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్తీ, దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ డైరెక్టర్లు, పట్టణాభివృద్ధి రంగానికి చెందిన అధికారులు, పాల్గొన్నారు.

# నష్టపరిహారం ఇస్తేనే ఓఆర్ఆర్ నిర్మాణం



**మధిర,**
**ఆగస్టు 12, వుదయం ప్రతినిధి:**

మధిర పట్టణానికి నూతనంగా ప్రతిపాదించిన ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారమే నష్టపరిహారం చెల్లించాలని బిజెపి మధిర మండల అధ్యక్షుడు గడ్డం శ్రీహరి డిమాండ్ చేశారు.పాత స్లాబ్ ప్రకారం అరకొర పరిహారం చెల్లిస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారని ,దీనిపై బిజెపి ఆధ్వర్యంలో న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.అమరావతి రాజధానికి సమీపంలో ఉండటంతో మధిర మండలంలో భూముల ధరలకు బాగా పెరిగాయని తెలిపారు.ఇప్పటికే పలు అభివృద్ధి పనుల వల్ల స్థానిక రైతులు తమ విలువైన భూములుకోల్పోయారని,ఇప్పుడు మళ్లీ ఔటర్ రింగ్ రోడ్డు పేరుతో భూసేకరణ చేయడం దారుణమన్నారు.ముఖ్యంగా ఈ ప్రాజెక్టు వల్ల అర ఎకరం, ఎకరం, రెండెకరాలు ఉన్న చిన్న, సన్నకారు రైతులే తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మధిర పట్టణంలోనే సరైన రోడ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతుంటే,ఇప్పుడు పట్టణం చుట్టూ అసలు ఎవరి ప్రయోజనాల కోసం ఈ రోడ్డు వేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఒకవేళ రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి వస్తే మాత్రం,బాధితులకు ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధర ప్రకారమే నష్టపరిహారం అందించాలని శ్రీహరి డిమాండ్ చేశారు.

# మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకుడు కోలా ఉపేందర్‌రావు



**మునగాల:**
**ఆగస్టు 12 (వు దయం):-**

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటిని విడుదల చేసి మండలంలోని చెరువులను నింపి రైతులను ఆదుకోవాలని మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకుడు కోలా ఉపేందర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెరువులను నీటితో నింపి రైతులకు సాగునీటి కొరత లేకుండా చూడాలని కోరారు.ప్రభుత్వం, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా సాగునీటి వసతి ఉన్నప్పటికీ రైతులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆరోపించారు. ఇప్పటికే పలువురు రైతులు బోరుబావుల కింద పంటలు సాగు చేశారని, శ్రీరాంసాగర్ నీటిని విడుదల చేస్తే పంటలు ఎండిపోకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా ప్రభుత్వ పనితీరు ఉందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే శ్రీరాంసాగర్ నీటిని విడుదల చేసి చెరువులను నింపాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలని కోరారు.నీటిపారుదల శాఖ మంత్రి సత్వరమే స్పందించి చెరువులకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కోలా ఉపేందర్‌రావు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కోట వెంకన్న, లింగంపల్లి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట నుంచి ఆర్టీసీ ప్రత్యేక గోవా యాత్ర

**వరంగల్ జిల్లా నర్సంపేట వుదయం ప్రతినిధి ఆగస్టు 12.**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) నర్సంపేట డిపో ఆధ్వర్యంలో ఆగస్టు 15న ఉదయం 5 గంటలకు 36 సీట్ల సూపర్ లగ్జరీ బస్సుతో ప్రత్యేక గోవా యాత్రను నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ ఎం. సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు రోజుల యాత్రలో భాగంగా హైదరాబాద్ నుంచి హంపి మీదుగా కర్ణాటకలోని కుక్కే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం, ధర్మస్థల, ఉడిపి, మురుడేశ్వర్, గోకర్ణ క్షేత్రాలను సందర్శించి, అనంతరం గోవాకు చేరుకుంటారు. గోవాలో ఒక రోజు పర్యాటకులకు సమయం కేటాయించనున్నారు. అనంతరం హైదరాబాద్ మీదుగా ఆగస్టు 20వ తేదీ గురువారం రాత్రి 12 గంటల వరకు నర్సంపేటకు చేరుకునేలా యాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈ ప్రత్యేక యాత్రకు ఒక్కొక్కరికి రూ.5,500 ప్రయాణ చార్జీగా నిర్ణయించినట్లు తెలిపారు. భోజనం, వసతి గదుల ఖర్చులు పర్యాటకులే భరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ముందస్తు బుకింగ్ కోసం 9704644543 నంబర్‌ను సంప్రదించాలని, పర్యాటకులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ ఎం. సరస్వతి కోరారు.

# చలో హైదరాబాద్ హమాలీ కార్మికుల మహాసభలను జయప్రదం చేయాలి.

**హమాలి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్.**

**నర్సంపేట**
**వుదయం ప్రతినిధి ఆగస్టు 12.**



తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికుల హక్కుల సాధన కోసం ఈ నెల 14న హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ మహాసభలను జయప్రదం చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ పిలుపునిచ్చారు. బుధవారం నర్సంపేట పట్టణంలో ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ నిర్వహిస్తున్న ఈ మహాసభకు రాష్ట్రంలోని 30 లక్షలకు పైగా హమాలీ కార్మికులు తరలిరావాలని కోరారు. ఎఫ్‌సీఐ, టిడబ్ల్యూసీఎస్, సివిల్ సప్లై, గిరిజన కార్పొరేషన్, కూరగాయలు, పండ్లు, చేపలు, జంతు మాంస మార్కెట్లు, ఎగుమతులు-దిగుమతులు, ప్రభుత్వ, ప్రైవేటు తదితర రంగాల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ నెల 14వ తేదీ శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని ఏఐటీయూసీ హిమాయత్‌నగర్ కార్యాలయంలో మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం జరిగే ఈ మహాసభకు ప్రతి హమాలీ కార్మికుడు హాజరై జయప్రదం చేయాలని గుంపెల్లి మునీశ్వర్ పిలుపునిచ్చారు.



# విద్యా రంగానికి 'కాషాయ' దన్ను

**కార్పొరేట్ దందాపై పోరు బాట!**
**మతోన్మాద విధానాలపై ఉక్కుపాదం మోపాలి: ఏఐఎస్ఎఫ్ ఆక్రోశం**
**చదువును అమ్ముకుంటే చూస్తూ ఊరుకోం: ఉచిత ప్రభుత్వ విద్యే శరణ్యం**
**గద్వాల కృష్ణవేణి చౌక్‌లో రగిలిన ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ సమరశంఖం**

గద్వాల ఆగస్టు 12
(వుదయం కరస్పాండెంట్)

దేశ విద్యా రంగాన్ని పట్టిపీడిస్తున్న కాషాయీకరణ, విచ్ఛిన్నకర మతోన్మాద కుట్రలపై విద్యార్థి లోకం తిరుగుబాటు జెండా ఎగరేయాలని ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బి. ఆంజనేయులు తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెడుతూ, రాజ్యాంగబద్ధమైన శాస్త్రీయ దృక్పథాన్ని బొందపెట్టాలని చూస్తున్న మతోన్మాద శక్తుల పీచమణచాలని పిలుపునిచ్చారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌక్‌లో బుధవారం ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రణనినాదాల మధ్య అత్యంత ఉద్వేగభరితంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంజనేయులు ఏఐఎస్ఎఫ్ ఎర్రజెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. విద్యా వ్యవస్థను వ్యాపార సరుకుగా మార్చిన తీరుపై, కేంద్ర పాలకుల వైఖరిపై నిప్పులు చెరిగారు. అంగడి సరుకుగా చదువు.. కార్పొరేట్ రక్కాసికి బలికావాల్సిందేనా? విద్య ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని స్పష్టం చేసిన ఆంజనేయులు, దానిని లాభార్జనే ధ్యేయంగా మార్చుకున్న కార్పొరేట్ శక్తులకు పాలకులు దాసోహమనడం దురదృష్టకరమన్నారు. "ఫీజుల దోపిడీ, ప్రైవేటీకరణ పేరిట జరుగుతున్న దోపిడీతో పేద, దిగువ మధ్యతరగతి విద్యార్థుల చదువులను అటకెక్కిస్తున్నారు. విద్యను అమ్ముకునే వ్యాపార సంస్కృతికి తక్షణమే చరమగీతం పాడాలి. ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేసి, ప్రతి ఒక్కరికీ ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడం ప్రభుత్వాల కనీస ధర్మం. ఉద్యోగ, ఉపాధి హక్కులను కాలరాస్తే ఊరుకునేది లేదు" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాస్త్రీయ విద్యపై 'కాషాయ' విషప్రయోగం! కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విద్యా సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాలకు, మతోన్మాద ప్రచారానికి అడ్డాలుగా మార్చుకుంటోందని ఆయన ధ్వజమెత్తారు. "పాఠ్యాంశాల్లో శాస్త్రీయ ఆలోచనలకు తిలోదకాలిచ్చి, మతోన్మాద భావజాలాన్ని నూరిపోస్తూ దేశ భవిష్యత్తును పణంగా పెడుతున్నారు. విద్యార్థులు ఈ విషపూరిత కుట్రలను తిప్పికొట్టి, శాస్త్రీయ విద్యా విధానం కోసం సమర సింహాలై పోరాడాలి" అని ఉద్బోధించారు. తొమ్మిది దశాబ్దాల ఉద్యమ రక్తం.. భగత్‌సింగ్ ఆశయాల పంథా! 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ లోని లక్నో వేదికగా ఆవిర్భవించిన ఏఐఎస్ఎఫ్.. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వంటి అమరవీరుల త్యాగాల పునాదులపై నిర్మితమైందని గుర్తుచేశారు. "చదువుతూ పోరాడు.. చదువుకై పోరాడు" అనే విప్లవ నినాదంతో స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటి వరకు విద్యార్థి హక్కుల కోసం రక్తం చిందించిన చరిత్ర ఏఐఎస్ఎఫ్‌దని కొనియాడారు. హాస్టళ్లలో మౌలిక వసతుల కల్పన, విద్యా-ఉపాధి హక్కుల రక్షణ కోసం రాబోయే రోజుల్లో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తీవ్రంగా హెచ్చరించారు. ఐక్యపోరుతోనే పాలకుల మెడలు వంచుతాం! ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పేరు కృష్ణ, ప్రవీణ్, ఎస్సీ, ఎస్టీ ఐక్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు మోహన్, టీపీసీసీ ఎస్సీ వైస్ చైర్మన్ మాల మహానాడు శ్రీనివాసులు, మాజీ నాయకులు రైల్వే పాషా, రామాంజనేయులు, ధరూర్ రవి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు పరమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు భరత్ తదితరులు ప్రసంగిస్తూ.. పాలకులు దిగివచ్చే వరకు, విద్యార్థుల సమస్యలు తీరే వరకు ఐక్య పోరాటాలను ఆపేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, సురేందర్, గురుస్వామి, భీమరాజు, శివకుమార్, రాఘవేంద్ర, రమేష్, రాజు సహా పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ ఉద్యోగాలకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ

**గ్రామీణ నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: తొగుట సీఐ షేక్ లతీఫ్**

దౌల్తాబాద్, ఆగస్టు 12 (వుదయం):



పోలీస్ కానిస్టేబుల్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ అందిస్తున్నట్లు తొగుట సీఐ షేక్ లతీఫ్ తెలిపారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో అఖిల రాజ్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత పోలీస్ ఉద్యోగ శిక్షణ అర్హత పరీక్షకు సంబంధించిన గోడపత్రికను రాయపోల్ ఎస్ఐ కె. మానసతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సీఐ షేక్ లతీఫ్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు అందుబాటులోకి వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్థిక స్థోమత లేక ప్రైవేట్ కోచింగ్ పొందలేని అభ్యర్థులకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. పోలీస్ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్న యువత కష్టపడి చదివి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని అన్నారు.

**ఎంపికైన వారికి ఉచిత శిక్షణ, వసతి**

అఖిల రాజ్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అర్హత పరీక్ష ద్వారా ఎంపికైన అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు వసతి సౌకర్యం కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఎంపిక పరీక్షకు అర్హులని పేర్కొన్నారు.కోచింగ్‌కు అభ్యర్థుల ఎంపిక కోసం ఆగస్టు 16న ఎంపిక పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు సెప్టెంబర్ 5 నుంచి ప్రిలిమ్స్ పరీక్ష పూర్తయ్యే వరకు రెసిడెన్షియల్ కోచింగ్ కొనసాగుతుందని వెల్లడించారు.

**పలు ప్రాంతాల్లో పరీక్షా కేంద్రాలు**

అభ్యర్థుల సౌకర్యార్థం హైదరాబాద్, వరంగల్, నల్లగొండ, కరీంనగర్, సంగారెడ్డి, రామగుండం, బోధన్, మహబూబ్‌నగర్, నిర్మల్, దుబ్బాక, రామాయంపేట తదితర ప్రాంతాల్లో ఎంపిక పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన అర్హులైన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని పోలీస్ ఉద్యోగాల సాధన దిశగా ముందుకు సాగాలని కోరారు.ఉచిత శిక్షణతో పాటు వసతి సౌకర్యం కల్పించడం వల్ల ఆర్థికంగా వెనుకబడిన యువతకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే పట్టుదల, క్రమశిక్షణతో శిక్షణ పొందితే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని నిర్లక్ష్యం చేయకుండా అర్హత పరీక్షకు హాజరై ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# 10 సీసీ కెమెరాల ఏర్పాటు

**గ్రామ భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో కీలకం: తొగుట సీఐ లతీఫ్**

దౌల్తాబాద్, ఆగస్టు 12 (వుదయం):

గ్రామ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ముత్తంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలను తొగుట సర్కిల్ సీఐ షేక్ లతీఫ్, దౌల్తాబాద్ ఎస్ఐ జి. అరుణ్‌కుమార్, గ్రామ సర్పంచ్ తోడంగి సునీత స్వామితో కలిసి ఘనంగా ప్రారంభించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలను పర్యవేక్షించేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సీఐ లతీఫ్ మాట్లాడుతూ.. సీసీ కెమెరాల ఏర్పాటుతో గ్రామంలో నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా మరింత పెరుగుతుందని తెలిపారు. దొంగతనాలు, గొడవలు, ఇతర నేరాలు జరగకుండా ముందస్తు నియంత్రణకు కెమెరాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఏదైనా అవాంఛనీయ ఘటన చోటుచేసుకున్న సమయంలో సీసీ కెమెరాల ఫుటేజీ ద్వారా నిందితులను గుర్తించడంతోపాటు కీలక ఆధారాలను సేకరించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.

గ్రామ ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో చొరవ చూపిన గ్రామ సర్పంచ్ తోడంగి సునీత స్వామి, గ్రామ ప్రజలను పోలీసు అధికారులు అభినందించారు. ప్రతి గ్రామంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ముందుకు రావాలని సూచించారు.

గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే ప్రజలు వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సీఐ కోరారు. నేరాల నియంత్రణలో పోలీసులతోపాటు ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామ భద్రత కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను నిరంతరం పర్యవేక్షిస్తూ సక్రమంగా పనిచేసేలా చూడాలని సూచించారు.

# ధర్మము అంటే ఏమిటి

**ధర్మము గురించి వివరించిన ప్రముఖ సంఘ సేవకులు హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్ గౌడ్.....**

వుదయం న్యూస్
శివ్వంపేట ఆగస్ట్ 12....

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో కొలువుదీరిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి సన్నిధిలో నేడు బుధవారం అమావాస్య కావడంతో శ్రీ గురు పీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ధర్మం గురించి విచ్చేసిన భక్తుల సమక్షంలో ఇలా వివరించారు.పంచమవేదమని పిలువబడే మహాభారతములో శౌనకుడు ధర్మరాజుతో ధర్మము గురించిన ధర్మవిచారము ఏమనగా విషయవాంఛలచేత రాగము, దానిచే కామము, దానిచే తృష్ణదా exనిచే సర్వపాపములు కలుగును. అర్థమే (డబ్బు) అన్ని అనర్థములకూ మూలము. అర్థము వలన లోభ, మోహ, మద, మాత్సర్య. గర్వ గుణములు వృద్ధి చెందును. ఈ ధనాశచే ధర్మమునకు హాని తలపోయును. కావున ధర్మవిదితమైన ధనసంపాదనే యోగ్యము శ్రేయోదాయకము.మహాభారతములో లోశమ మహర్షులవారు ధర్మరాజుతో ధర్మాధర్మ విషయములను ఈ విధముగా నుడివిరి. అధర్మపరులకు అభివృద్ధి నేనువెంటనే కలుగును. కానీ అది క్షణికము. అధర్మమును ఆశ్రఇంచినవాడు దుష్ట బుద్ధితో ఎదుటవారిని గోతిలో పడవేయడానికి ఒక పెద్ద గొయ్యి తీసి ఉంచుతాడు. కానీ ఆ గోతిలో తానే పడి విలవిలలాడుతాడు. అధర్మము వలన ధనము, (అధికారము), దానివలన దర్పము, స్వాభిమానము, దానివలన క్రోధము, దానివలన కలిగిన గర్వముతో విచక్షణాహీనులై, లజ్జాహీనులై శీలమును కోల్పోతారు. ఎప్పుడైతే శీలమును కోల్పోతారో అపుడు లక్ష్మీదేవి వారిని వీడి వెళ్లిపోతుంది. లక్ష్మీదేవి వెళ్ళిపోవడముతో ధైర్యము వెళ్లిపోతుంది. అందువలన సర్వమూ కోల్పోయి అష్ట దరిద్రు లవుతారు. మరి ధర్మమును నమ్ముకొని ధర్మాచారరణతో జీవించువారు ఎన్నో కష్టాలను. అవమానాలను వనస్తాపములను ఎదుర్కొని వాటిని భరిస్తారు వారు ధర్మ పరులకంటే వేయి రేట్లు సుఖసంతోషములను పొందుతారు. అలా పొందిన సుఖ సంతోషంలో శాశ్వతమైనవి. మార్కండేయ మహర్షుల వారు ధర్మరాజుతో యుగధర్మములను గురించి ఈ విధముగా వివరించారు. కృత యుగంలో ధర్మము నాలుగు పాదములతోనూ. త్రేతయుగములో ధర్మము మూడు పాలముల తోనూ. ద్వాపర యుగములో ధర్మము రెండు పాదములతోనూ. కలియుగములో ధర్మము ఒంటిపాదముతోను వర్తించును. మరియు కొన్ని కలియుగ లక్షణములను ఈ విధముగా వివరించారు. ఆవు పాలు తాగిన శంకరజాతి పాడి పెరుగును. నవరసముల రుచి తగ్గును. జలచరములు భోగ్య. బొజ్య వస్తువులను. ధనము కొరకు విప్రులు క్షుద్ర సేవలతో. వేద పట్టణము మరచి సంధ్యావందనము. నిత్య పూజాది క్రతువులను తిలోదకాలిచ్చి మదన్మాత్తులై



మధుపానము . మాంస బక్షణము. వేద విక్రయము. చేయుచుందూరు. బృణ హత్యలు . స్త్రీ పతనం. వేద దూషణం. కపట వ్యాపారములు. ఇత్యాది ఆకృత్యములు. చేయుటలో ఉత్సాహవంతులై వర్ణ శ్రమ వ్యవస్థను పూర్తిగా పతనము చేయుచుందురు. కృతయుగమున తపము చేత. వ్యతాయుగమున యజ్ఞ యాగముల చేత . ద్వాపర యుగమున కర్మ చేత. కలియుగమున కేవలము భగవనము జపము చేత మరియు వేద ప్రోక్తమైన ధర్మ చరణము చేత తి పొంద గలరని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గురు పీఠం విచ్చేసిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాద వితరణ

**అన్నం పరబ్రహ్మ స్వరూపం - సంఘం అధ్యక్షులు వాస శేఖర్**

కల్వకుర్తి ఆగస్టు 12
(వుదయం ప్రతినిధి):

అమావాస్య సందర్భంగా కల్వకుర్తి బస్టాండ్ ప్రాంగణంలో బుధవారం ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు వాస శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్నిటికంటే అన్నదానం మిన్న అని తెలిపారు. ఎన్ని కోట్లు ఇచ్చినా ఆశ తీరని మానవుడు బుక్కెడు అన్నంతో కడుపు నిండిన తర్వాత చాలు అనే సంతృప్తినిచ్చే పదార్థం భువిలో అన్న ప్రసాదమేనని అన్నారు.ప్రతి అమావాస్యకు ఆర్యవైశ్యులు ఐక్యమత్యంతో రైస్ మిల్లర్లు, కిరాణా దుకాణాల యజమానులు, రికార్డ్ గ్రేటర్ అసోసియేషన్ సభ్యులు, ఆర్యవైశ్య మహాసభ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిత్య అమావాస్య అన్నదానం చేస్తున్నామని తెలిపారు. సమాజంలో ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం గొప్ప పుణ్యకార్యమని, ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు గార్లపాటి శ్రీనివాసులు, చిగుళ్లపల్లి శ్రీధర్, గందె రవి, సంబు రమణ, కిషన్, ముత్యాలు, కిషోర్, రఘు, ప్రసాద్, గంధం శ్రీను, రామనాథం, బచ్చు రఘు, కరుణాకర్, ఆర్టీసీ ఉద్యోగులు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌పై విమర్శలు చేస్తే సహించేది లేదు

సంగారెడ్డి వుదయం

సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌పై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలకు బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ నేతలు అతిఉత్సాహంతో, స్థాయికి మించి మాట్లాడుతున్నారని విమర్శించారు. బుధవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నేతలకు ఘాటైన కౌంటర్ ఇచ్చారు.అభివృద్ధి అంటే గుర్తొచ్చే పేరు చింత ప్రభాకర్ అని, సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు సహకారంతో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విశేష కృషి చేశారని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణంలో సుమారు రూ.822 కోట్లతో, సదాశివపేట పట్టణంలో సుమారు రూ.264 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.అభివృద్ధి పనులపై ఎవరికైనా సందేహాలు ఉంటే సంగారెడ్డి, సదాశివపేటలో ఆధారాలతో బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, కాంగ్రెస్ నేతలు కూడా చర్చకు రావాలని సవాల్ విసిరారు. వ్యక్తిగత విమర్శలు కాకుండా అభివృద్ధి అంశాలపై మాట్లాడితే తాము సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.“తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా కరోనా సమయంలో ప్రజల మధ్య ఉంటూ, ప్రజలకు అందుబాటులో ఉన్న నాయకుడు చింత ప్రభాకర్. మా నాయకుడిని విమర్శించే ముందు మీ స్థాయి ఏంటో తెలుసుకుని మాట్లాడండి. మేము కూడా మీకంటే ఎక్కువగా మాట్లాడగలం. కానీ వ్యక్తిగతంగా దూషించడం మా నాయకుడు మాకు నేర్పలేదు. పద్ధతిగా, గౌరవంగా మాట్లాడాలని ఆయన సూచించారు” అని బీఆర్ఎస్ నేతలు అన్నారు.ఎమ్మెల్యేగా ఓడిపోయిన సమయంలోనూ చింత ప్రభాకర్ ప్రజలకు దూరంగా ఉండలేదని, కలెక్టరేట్ ఎదుట క్యాంపు కార్యా



లయం ఏర్పాటు చేసుకుని ప్రజలకు సేవలు అందించారని గుర్తు చేశారు. “మీ నాయకుడు ఐబీని గాంధీభవన్‌గా మార్చుకున్నారు. అభివృద్ధిపై మాట్లాడండి.. మేము కూడా సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నాం” అని అన్నారు.“మా నాయకుడిపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకుని సంగారెడ్డి అభివృద్ధిపై దృష్టి పెట్టండి. మీ గత చరిత్ర, మీ పాలనపై కూడా మా దగ్గర పూర్తి సమాచారం ఉంది. అవసరమైతే ఆధారాలతో మాట్లాడతాం. విమర్శలు చేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించండి” అని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు.తెలంగాణ ఉద్యమం, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎవరు ఏ సమయంలో ఏ విధంగా మాట్లాడారో ప్రజలకు తెలుసని, ముందుగా ‘జై తెలంగాణ’ నినాదం విషయంలో తమ వైఖరిని స్పష్టం చేయాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు.చివరగా, “అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. పదవులు వస్తుంటాయి..పోతుంటాయి. sk రషీద్, అక్బర్ హుస్సేన్, కసిని శ్రీకాంత్ , మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, లతీఫ్, జాఫర్, అజ్జు, మజీద్, విష్ణు, నజీం, ఖలీమ్ పటేల్, సమద్, ఖమీల్, కుద్దుష్, వహాబ్, వాజిద్, చింటూ, శ్రవణ్ రెడ్డి , అఖిల్, తదితరులు ఉన్నారు.

# హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





**దేశభక్తి భావనను బలపరిచేలా ప్రజల భారీ భాగస్వామ్యం**

అచ్చంపేట ఆగస్టు 12
(వుదయం ప్రతినిధి):

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు అచ్చంపేట పట్టణంలో బుధవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీలో బీజేపీ రాష్ట్ర నాయకులు, అచ్చంపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గువ్వల బాలరాజు, జిల్లా అధ్యక్షులు వేముల నరేంద్ర రావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అచ్చంపేటలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన డాక్టర్ గువ్వల బాలరాజు, అనంతరం జాతీయ జెండాను చేతబూని ర్యాలీలో పాల్గొన్నారు.ఈ ర్యాలీలో జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, వివిధ రంగాల వ్యాపారవేత్తలు, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, ఏబీవీపీ నాయకులు, బీజేవైఎం కార్యకర్తలు, పార్టీ శ్రేణులు మరియు దేశభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ గువ్వల బాలరాజు మాట్లాడుతూ దేశభక్తి అంటే కేవలం జెండాను ఎగురవేయడం మాత్రమే కాదని, మన దేశాన్ని నిర్మించిన మహనీయులను స్మరించుకోవడం, జాతీయ ఐక్యతను చాటడం, ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా చేయడం కూడా అని తెలిపారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి భారతీయుడిలో దేశభక్తి భావనను మరింత బలపరచాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సందేశానికి అచ్చంపేటలో ప్రజల భాగస్వామ్యం చక్కటి ఉదాహరణగా నిలిచిందని అన్నారు.

## కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**విద్య, భోజనం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశం**

బిజినపల్లి ఆగస్టు 12
(వుదయం ప్రతినిధి):

విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, మౌలిక వసతులు, భోజన సదుపాయాలు, పాఠశాల పరిసరాల పరిశుభ్రతను పరిశీలించేందుకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ బిజినపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

పాఠశాలకు చేరుకున్న కలెక్టర్ తొలుత తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను పరిశీలించి క్రమం తప్పకుండా హాజరు నమోదవుతుందా అని ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించాలని పాఠశాల ప్రత్యేక అధికారిని ఆదేశించారు.

అనంతరం వంటగది, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆహారం తయారీలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ భోజనం అందించాలని, నాణ్యతలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. విద్యార్థులకు పౌష్టిక విలువలతో కూడిన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు.పాఠశాల ఆవరణ, వంటగది పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తాచెదారం పేరుకుపోకుండా చూడాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండి లోపాలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు.ఈ తనిఖీలో తహసీల్దార్ మునీరుద్దీన్, ఎంపీడీవో కథలయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సీఎం సభకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఎస్పీ, అడిషనల్ ఎస్పీలతో కలిసి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్**

సంగారెడ్డి, ఆగస్టు 12:-వుదయం

సంగారెడ్డి జిల్లాలో ఈ నెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి పాల్గొనే బహిరంగ సభకు పటిష్టమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సీఎం పర్యటన నేపథ్యంలో బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి కలెక్టర్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. సీఎం పర్యటన రూట్ మ్యాప్, భద్రతా ఏర్పాట్లు, హెలిప్యాడ్, సభా వేదిక, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీఎం పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్ నుంచి సీఎం ప్రయాణించే మార్గం, సభా వేదిక, ప్రజల రాకపోకలు, వాహనాల పార్కింగ్, రహదారులు, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.స్థానిక అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్న బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు



హాజరయ్యే అవకాశం ఉన్నందున, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పటిష్టమైన భద్రతా ప్రణాళికను అమలు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, సీఎం రూట్, సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర ప్రాంతాల్లో భద్రతా చర్యలను సమన్వయంతో చేపట్టాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డితో కలిసి ప్రతిపాదిత హెలిప్యాడ్, సభా వేదిక, వాహనాల పార్కింగ్ ప్రాంతాలు, రాకపోకల మార్గాలు, భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ముబారస్‌పూర్

# మిత్రబృందం ఆర్థిక సాయం

**కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటాం: మిత్రబృందం నాయకులు**

దౌల్తాబాద్, ఆగస్టు 12 (వుదయం):

ముబారస్‌పూర్ గ్రామానికి చెందిన శేరుపల్లి యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ముబారస్‌పూర్ మిత్రబృందం నాయకులు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా మిత్రబృందం నాయకులు మాట్లాడుతూ.. యాదగిరి మృతి కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఆపద సమయంలో కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు.

యాదగిరి కుటుంబానికి భవిష్యత్తులోనూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని మిత్రబృందం నాయకులు హామీ ఇచ్చారు. గ్రామంలో ఎవరైనా ఆపదలో ఉంటే తమవంతు సహకారం అందించేందుకు మిత్రబృందం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.

కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ బోటుక తిరుపతి, ఉపసర్పంచ్ కొంగరి రాజు, మాజీ ఎంపీటీసీ శేరుపల్లి స్వామి, న్యాలపల్లి లక్ష్మణ్, తుప్పతి నరేష్, జమాల్‌పూర్ సతీష్, పంజా రాజు, కోనేరు రాము, జక్కుల చందు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# భయం గుప్పట్లో చిరు వ్యాపారస్తులు



ఆందోల్- జోగిపేట్(. వుదయం)

చిరు వ్యాపారస్తుల డబ్బులు తొలగించాలని నోటీసులు ఇవ్వడంతో చిరు వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత . బిఆర్ఎస్. ప్రభుత్వం చిరు వ్యాపారులకు అన్యాయం చేయకుండా కొద్ది దూరం లోపల జరిపి ఎవ్వరికీ అన్యాయం జరగకుండా భరోసా ఇవ్వగా, గత ఎన్నికల్లో వ్యాపారస్తులకు అండగా ఉంటానని మాట ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డబ్బాలు తొలగించడం అన్యాయమని వాపోయారు. మున్సిపల్ కార్యాలయం నుండి నోటీసులు పంపడం వల్ల మా భార్య పిల్లలను రోడ్డుమీద వెయ్యకుండా చూడాలని కాంగ్రెస్ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లకు వారు విజ్ఞప్తి చేస్తున్నారు. మా చిరు వ్యాపారస్తుల డబ్బాలను తొలగించవద్దని మాకు న్యాయం చేయాలని, చిరు వ్యాపారస్తులు వేడుకుంటున్నారు

# పోసానిపేట శివారులో అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలి

సంగారెడ్డి వుదయం

సంగారెడ్డి జిల్లా పోసానిపేట శివారులోని సర్వే నంబర్ 255లో నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్ల విక్రయాలు చేపడుతున్నారని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వెంచర్‌లో రోడ్లు, డ్రైనేజీ, పార్కులు, విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు వంటి కనీస సౌకర్యాలు కల్పించలేదని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. అలాగే అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేపట్టినట్లు ఆరోపించారు. సర్వే విస్తీర్ణంలోనూ వ్యత్యాసం ఉందని పేర్కొంటూ కలెక్టర్, DRO, DPO, స్థానిక MRO



అధికారులు విచారణ చేపట్టి అక్రమ వెంచర్, అనుమతులు లేని నిర్మాణాల పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# హెచ్ ఐ వి /ఎయిడ్స్ పై అవగాహన

మహబూబ్ నగర్ ఆగష్టు 12
( వుదయం ప్రతినిధి )

మహబూబ్‌నగర్ జిల్లాలో హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ పై ప్రచార అవగాహన కార్యమం లో బాగంగా ప్రచార పోస్టర్ QR కోడ్‌లను ఆవిష్కరించి, అనంతరం ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమమును DMHO డా. శ్రీనివాసులు , GGH సూపరింటెండెంట్ డా. రంగ అజ్మీరా లుజెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.



ప్రజల్లో HIV/AIDS నివారణ, సురక్షితమైన ఆరోగ్య ప్రవర్తన, ముందస్తు పరీక్షలు, చికిత్స అవగాహన పెంపొందించడమే ఈ ప్రచార కార్యక్రమం ప్రధాన లక్ష్యమని డా. శ్రీనివాసులు తెలిపారు. ప్రజలందరూ ఈ అవగాహన కార్యక్రమంలో భాగస్వాములై, ఆరోగ్య సమాచారాన్ని ప్రతి ఒక్కరికీ చేరవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమములో ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి డా. రాజు, డా. శంకర్, డా. పులి విద్య, హెల్త్ ఎడ్యుకేటర్ హన్మంతు, MPHEO సుభాష్ చంద్ర,ART, ICTC, TiNGOs, SSK, CSC, RISE Project మరియు DMHOకార్యాలయానికి చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## రౌడీ షీటర్లపై నిరంతర నిఘా ఉండాలి

**జిల్లా ఎస్పీ డాక్టర్. సంగ్రామ్ సింగ్ జి పాటిల్**
**అచ్చంపేట, సిద్ధాపూర్ పోలీస్ స్టేషన్లను వార్షిక తనిఖీ**
**అచ్చంపేట ఆగస్టు 12 (వుదయం ప్రతినిధి):**

నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్ వార్షిక తనిఖీలో భాగంగా అచ్చంపేట సబ్ డివిజన్ ఆఫీస్‌ను మరియు సిద్ధాపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా స్థానిక రౌడీషీటర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి కదలికలపై నిరంతర నిఘా ఉండేలా క్రింది స్థాయి పోలీస్ అధికారులకు తరచూ ఆదేశాలు ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఆఫీస్ పరిసరాలను పరిశీలించి, ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఆఫీస్‌కు మరియు పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని, వారు ఇచ్చే ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి, పారదర్శక విచారణ ద్వారా సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. బాధితులకు సకాలంలో సహాయం అందించాలని క్రింది స్థాయి అధికారులకు సూచనలు ఇచ్చారు.
సబ్ డివిజనల్ ఆఫీస్ మరియు సిద్ధాపూర్ పోలీస్ స్టేషన్ యొక్క రిసెప్షన్, రైటర్ మరియు ఇతర సిబ్బంది పనితీరును సమీక్షించారు. డీఎస్పీ ఆఫీస్‌లో మరియు సిద్ధాపూర్ పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి కేసులు పెండింగ్‌లో ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని డీఎస్పీ మరియు సిద్ధాపూర్ ఎస్ఐని ఆదేశించారు.
ఈ తనిఖీలో డీఎస్పీ ఆఫీస్ మరియు సిద్ధాపూర్ పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల భద్రత, సిబ్బంది క్రమశిక్షణ పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాస్, తమ్రాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రయ్య, డిసిఆర్బి ఎస్ఐ రమేష్, అచ్చంపేట ఎస్ఐ నరేష్, సిద్ధాపూర్ ఎస్ఐ అంజయ్యతో పాటు అచ్చంపేట సబ్ డివిజన్ ఎస్ఐలు మరియు సిద్ధాపూర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూముల ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలి

**ప్రభుత్వ స్థలాలపై సమగ్ర వివరాలు సేకరించాలి**
**హద్దులు నిర్ణయించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి: కలెక్టర్ కె. హైమావతి**
**దౌల్తాబాద్, ఆగస్టు 12 (వుదయం):**



ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి తహసీల్దార్లను ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలను సమగ్రంగా సర్వే చేసి హద్దులు నిర్ణయించడంతోపాటు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. బుధవారం రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 265లో ఉన్న ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని, రాయపోల్ మండల కేంద్రంలోని సర్వే నంబర్ 729లో ఉన్న ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్‌తో కలిసి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆయా స్థలాల రికార్డులు, విస్తీర్ణం, ప్రస్తుత పరిస్థితి, అందుబాటులో ఉన్న భూమి తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రభుత్వ భూములకు సంబంధించిన రికార్డులను సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా నమోదై ఉన్న స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాస్తవంగా ఎంత భూమి అందుబాటులో ఉంది? ఎంత మేర ఆక్రమణలకు గురైంది? అనే పూర్తి వివరాలను సేకరించాలని సూచించారు. భూముల సర్వే నిర్వహించి స్పష్టమైన హద్దులు నిర్ణయించి, అవసరమైన చోట ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు.
ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించినట్లు గుర్తిస్తే నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడంలో కఠినంగా వ్యవహరించాలని తహసీల్దార్లకు సూచించారు.

**ప్రభుత్వ భవనాలకు స్థలాల గుర్తింపు**
ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలకు అవసరమైన భవనాలతోపాటు మండల స్థాయిలో తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ శాఖ తదితర ప్రభుత్వ భవనాల నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు. రాయపోల్ మండలంలో ప్రస్తుతం పరిశీలించిన ప్రభుత్వ స్థలాల్లో అందుబాటులో ఉన్న భూమిని పరిశీలించి, అవసరమైన చోట ప్రభుత్వ భవనాల నిర్మాణానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**సర్కార్ తోటలో తహసీల్దార్ కార్యాలయం నిర్మించాలి**
రాయపోల్ గ్రామంలోని సర్కార్ తోటలో తహసీల్దార్ కార్యాలయాన్ని నిర్మించాలని గ్రామస్తులు ఈ సందర్భంగా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నందున కార్యాలయ నిర్మాణానికి అనువుగా ఉంటుందని వివరించారు. దీనిపై పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
ప్రభుత్వ భూముల పరిరక్షణతోపాటు ప్రజలకు అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర మౌలిక సదుపాయాల కోసం స్థలాలను ముందుగానే గుర్తించి అందుబాటులో ఉంచుకోవడం ద్వారా అభివృద్ధి పనులను వేగవంతం చేయవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రకళ, తహసీల్దార్ కృష్ణమోహన్, హౌసింగ్ ఏఈఈ విద్యాసాగర్, ఆర్ఐ రాజమల్లు, సర్వేయర్ సిద్ధార్థ, సర్పంచ్ మాసంపల్లి రాజు, జీపీఓ నర్సింలు, ఉపసర్పంచ్ హనుమంతు రాజు తదితరులు పాల్గొన్నారు.



## మృతిచెందినకుటుంబాలను

**పరామర్శించి నివాళులు అర్పించి**
**ఊర్కొండ న్యూస్ 11**
**వుదయం ప్రతినిధి**

ఊరుకొండ మండల పరిధిలో ఊరుకొండపేట, నర్సం పల్లి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన చింతల శంకర్ రెడ్డి, కుటుంబాన్ని కొండ సలేశ్వరం కుటుంబాన్ని వీరెడ్డి ప్రమిల్లమ్మ కుటుంబాలను పరామర్శించి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపిన బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి గారు కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఉపసర్పంచ్, రేపని శ్రీనివాస్, రామాంజనేయులు, సందీప్ ఆంజనేయులు, హనుమంతు, శివకుమార్, శ్రీశైలం, ప్రవీణ్ రెడ్డి, వెంకట్ రెడ్డి రాంరెడ్డి అఖిల్ పాల్గొన్నారు

## మగ్గానికి ఉరితాళ్ళు.. ప్రభుత్వాలది తుగ్లక్ నిద్ర!

**వస్త్రం తయారవుతోంది.. నేతన్న జీవితం శ్మశానమవుతోంది!**
**చావలేక.. వృత్తిని వదల్లేక నరకయాతన.. ఇకనైనా కళ్ళు తెరవండి!**
**గద్వాల ఆగస్టు 12 (వుదయం కరస్పాండెంట్)**



ఒకప్పుడు దేశానికే నాగరికత నేర్పిన చేనేత రంగాన్ని నేడు పాలకుల నిర్లక్ష్యం, దళారుల రాబందుల సంస్కృతి నిలువునా పూడ్చిపెడుతున్నాయి. ప్రపంచ వేదికపై విశ్వరూపం చూపించిన భారతీయుల నేతపనితనం నేడు ఆకలి కేకల నడుమ మూగబోతోంది. నమ్మిన మగ్గమే ఉరితాడుగా మారుతుంటే, పట్టువదలని నేతన్న శ్రమ దళారుల ఖజానాను నింపుతోంది. సూర్యోదయం నుంచి అర్ధరాత్రి వరకు ఒళ్ళు గుల్ల చేసుకుంటున్నా.. నేతన్న ఇంట్లో పొయ్యి వెలగడం లేదు. ఎంతకాలం ఈ దగా? పథకాల పేరుతో జనాన్ని మోసం చేసే ప్రకటనల పర్వం ఇంకెన్నాళ్లు? నూలు మంటలు.. దళారుల దోపిడీ! పట్టు, నూలు, రసాయనాల ధరలు రోజూ మండుతున్నాయి. ఉత్పత్తి వ్యయం ఆకాశాన్ని తాకుతుంటే, నేతన్న కష్టానికి మాత్రం కాసుల పరిహారం కూడా దక్కడం లేదు. చెమటోడ్చి, కళ్ళల్లో ఒత్తులు వేసుకుని ఒక చీర నేస్తే.. అందులో సింహభాగం లాభాలను రక్తం తాగే రాబందుల్లాంటి దళారులే నమిలి మింగేస్తున్నారు. రెక్కల కష్టానికి తగిన గిట్టుబాటు ధర లేక, నిత్యావసరాల భారాన్ని మోయలేక తరతరాల కళాకారులు అప్పుల ఊబిలో మునిగి, జీవన్మరణ పోరాటం చేస్తున్నారు.
రక్తమోడుతున్న ఆరోగ్యం.. నశిస్తున్న భవిష్యత్తు! జీవితాంతం పరుల మానాన్ని, ఒంటిని కప్పే వస్త్రాన్ని అందించిన నేతన్న.. వయస్సు పైబడ్డాక కనీస వైద్యం లేక దిక్కులేని శవమవుతున్నాడు. గంటల తరబడి ఒకే చోట కూర్చోవడంతో వెన్నుముకలు అరిగిపోయి, కంటిచూపు మసకబారి శారీరకంగా చచ్చిబతుకుతున్నారు. కనీస ఆరోగ్య భద్రత లేదు, ప్రమాదంలో చేయి విరిగితే పరిహారం లేదు, వృద్ధాప్యంలో పింఛన్ దిక్కు లేదు! ఈ నరకాన్ని చూశాక, ఏ తండ్రి అయినా తన బిడ్డను ఈ వృత్తిలోకి పంపగలడా? తరతరాల సంస్కృతికి మూలస్తంభమైన ఈ కళా వారసత్వం నేడు అంతరించిపోయే ఘట్టానికి చేరుకుంది. సంక్షేమం కాగితాలకే పరిమితం.. నిధులన్నీ గాలిలోకి! కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమం పేరిట ఊకదంపుడు ఉపన్యాసాలు దంచుతున్నాయే తప్ప, ఒక్క రూపాయి కూడా సరిగ్గా నేతన్న చేతికి చేరడం లేదు. ప్రభుత్వ రంగంలో 100% చేనేత వాడకం: అన్ని ప్రభుత్వ శాఖలు, పాఠశాలల యూనిఫామ్‌లు, ఆసుపత్రి వస్త్రాలు కేవలం చేనేత సంఘాల నుంచే కొనుగోలు చేయాలని చట్టం తీసుకురావాలి. రూ. 10 లక్షల ఉచిత బీమా & పింఛన్: ప్రతి కార్మికుడికి రూ. 10 లక్షల ఉచిత ఆరోగ్య, ప్రమాద బీమా వర్తింపజేయాలి. 50 ఏళ్లు దాటిన ప్రతి కార్మికుడికి నెలకు రూ. 5,000 తగ్గకుండా జీవనభృతి పింఛన్ ఇవ్వాలి.
ఉచిత విద్య & స్కాలర్‌షిప్‌లు: నేతన్నల పిల్లలకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్యనందించి, ఉన్నత చదువులకు ప్రత్యేక విద్యా నిధి కేటాయించాలి. చేనేత కేవలం ఒక వృత్తి మాత్రమే కాదు.. భారతీయ ఆత్మ! మగ్గం మూగబోవడం అంటే ఒక సంస్కృతిని సజీవ దహనం చేయడమే. చేనేత రంగాన్ని బతికించడం అంటే నేతన్నకు వేసే భిక్ష కాదు, ఈ దేశ సాంస్కృతిక రక్షణ బాధ్యత! ఇప్పటికైనా ప్రభుత్వాలు తమ మొద్దు నిద్ర వీడి, తక్షణమే అత్యవసర చర్యలు చేపట్ట కపోతే.. కార్మికుల కన్నీటి శాపం ఈ సమాజాన్ని, పాలకుల భవిష్యత్తును దహించివేయడం ఖాయం! చావకూడదు నేతన్న.. మూగబోకూడదు మగ్గం! వెంటనే కార్యాచరణ ప్రకటించు.. లేదంటే ప్రజా ఉద్యమానికి సిద్ధపడు!

## సీఎం రాకను అడ్డుకుంటాం

**ఏఐఎస్ఎఫ్**
**విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వలేని ప్రభుత్వం...**
**విద్యార్థుల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిందే!**
**నారాయణఖేడ్ ఆగస్ట్ 12(వుదయం)**



ఆగస్ట15సంగారెడ్డి జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో రాష్ట్రంలోని విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఏఐఎస్ఎఫ్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం నారాయణఖేడ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో దత్తు రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెద్ద మొత్తంలో పెండింగ్‌లో ఉన్నప్పటికీ ప్రభుత్వం వాటిని విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపకపోవడం ఆందోళనకరమన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తీసుకురావడం, ఫీజుల కోసం ఇబ్బందులకు గురిచేయడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిన ప్రభుత్వం వారి చదువుకు అడ్డంకిగా మారడం దురదృష్టకరం. విద్యార్థులకు రావాల్సిన డబ్బులను విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని హామీలు ఇచ్చినా వాటికి అర్థం ఉండదు అన్నారు. అదేవిధంగా రాష్ట్రానికి పూర్తిస్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించకుండా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకు ఏఐఎస్ఎఫ్ పోరాటం కొనసాగుతుందని, విద్యార్థుల హక్కుల కోసం ఎలాంటి ఒత్తిళ్లకు వెనుకాడకుండా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలనిbడిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇసాక్, అభిషేక్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అమావాస్య
# అన్నప్రసాద వితరణ



**అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం**
**నాగర్‌కర్నూల్ రూరల్ ఆగస్టు 12 (వుదయం ప్రతినిధి):**

అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజున నిర్వహించే అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని బుధవారం పట్టణంలోని సంజయ్ నగర్ కాలనీ చౌరస్తాలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.
ఈ సందర్భంగా సమితి రాష్ట్ర కోశాధికారి పుట్ట నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ జక్కసింధు రాజు, కౌన్సిలర్ రాజేశ్వరి, సమితి బాధ్యులు మురళి గురుస్వామి, అనిల్ గురుస్వామి, ఆంజనేయులు గురుస్వామి, నరేష్ గురుస్వామి, లక్ష్మణ్ గురుస్వామి, న్యాయవాది భవానీ బాయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కోశాధికారి పుట్ట నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లోని అనేక పట్టణాల్లో ప్రతి అమావాస్య అన్న ప్రసాద వితరణతో పాటు ప్రతి బుధవారం, శనివారం ఇంటింటికి భజన కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్రమైన నాగర్‌కర్నూల్‌లో కూడా గత కొన్ని నెలలుగా అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అయ్యప్ప భక్తులు, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు సహకరించి విజయవంతం చేయాలని కోరారు.

## బాల్యంపై బరితెగిస్తే బేడీలే!

**వేధింపులను అణచివేద్దాం.. నేరస్థులను కటకటాల వెనక్కి నెడదాం**
**చట్టాల కవచముంది.. భయాన్ని వీడి తిరగబడండి: లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ లక్ష్మన్న స్వామి**
**ఎల్కూర్, మల్దకల్ విద్యాసంస్థల్లో ఉద్వేగపూరితంగా న్యాయ అవగాహన సదస్సులు**
**మల్దకల్, ఆగస్టు 12 (వుదయం కరస్పాండెంట్)**

పసిమొగ్గల లాంటి చిన్నారుల భవిష్యత్తును చిదిమేసే కామాంధులకు, వేధింపులకు పాల్పడే మృగాలకు ఇక కాలం చెల్లిందని... బాల్యంపై పంజా విసిరితే చట్టం ఉక్కుపాదం మోపుతుందని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ డి. లక్ష్మన్న స్వామి హెచ్చరించారు. చిన్నారులపై జరిగే ఎలాంటి శారీరక, మానసిక, లైంగిక వేధింపులైనా సమాజం ఎంతమాత్రం సహించవద్దని, బాధితులకు అండగా నిలిచి తక్షణమే స్పందించాలని పిలుపునిచ్చారు. జాతీయ న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు, జోగులాంబ గద్వాల జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎల్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సుల్లో ఆయన ఉద్వేగభరితంగా ప్రసంగించారు. పోక్సో కఠినమైనది.. మృగాళ్లకు బేడీలు తప్పవు! బాలల రక్షణకు దేశంలో అత్యంత కఠినమైన చట్టాలు అమల్లో ఉన్నాయని లక్ష్మన్న స్వామి స్పష్టం చేశారు. లైంగిక వేధింపులకు పాల్పడే వారి గుండెల్లో నిద్రపోయే పోక్సో చట్టం-2012తో పాటు బాల్య వివాహాల నిషేధ చట్టం-2006, బాల కార్మిక నిరోధక చట్టం, విద్యా హక్కు చట్టం-2009, జువెనైల్ జస్టిస్ చట్టం-2015ల పవర్ ఏంటో వివరించారు. భయాన్ని వీడండి: మంచి స్పర్శ చెడు స్పర్శ (గుడ్ టచ్ బ్యాడ్ టచ్) పై స్పష్టమైన అవగాహన ఉండాలని, తేడా వస్తే భయపడి ఇంట్లో దాక్కోకుండా వెంటనే ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అత్యవసర నంబర్లు: ఆపదలో ఉన్నప్పుడు క్షణం ఆలస్యం చేయకుండా చైల్డ్ హెల్ప్‌లైన్ ఉమ్మడి పది తొమ్మిది ఎనిమిది (1098), ఉచిత న్యాయ సాయం కోసం జాతీయ న్యాయ సేవా సంస్థ టోల్‌ఫ్రీ నంబర్ పదిహేను వందల వంద (15100) ను ఆశ్రయించాలని స్పష్టం చేశారు. సైబర్ రక్కసి ఉచ్చులో పడొద్దు! అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, ఫొటోలు, పాస్‌వర్డ్‌లు పంచుకుని జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. సామాజిక సమరంతోనే సురక్షిత బాల్యంచిన్నారుల హక్కుల పరిరక్షణ కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, సమాజం అంతా కలిసికట్టుగా పోరాడినప్పుడే వేధింపుల మహమ్మారిని అంతం చేయగలమని ఉద్ఘాటించారు. విద్యాసంస్థల్లో సురక్షితమైన వాతావరణం, సమర్థవంతమైన ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి నరసింహ, ప్రిన్సిపాల్ జి. శ్రీలత, ప్రధానోపాధ్యాయులు రమేష్, చైల్డ్‌లైన్ ప్రతినిధులు శివలీల, సరోజ, భరోసా సెంటర్ ప్రతినిధి శ్వేత, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఎర్ర సత్యం జయంతి వేడుకలు



**నారాయణపేట టౌన్ ఆగస్టు12 (వుదయం ప్రతినిధి)**

దివంగత ఎమ్మెల్యే ముదిరాజ్ జాతి రత్నం ఎర్ర సత్యం బడుగు బలహీన వర్గ ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని చిన్న పెద్ద బేధం లేకుండా పేదలకోసం ఓ నాయకుడిగా కాకుండా ఓ సేవకునిలా రేయింబవళ్ళు ఎనలేని సేవలు అందించిన మహోన్నత నాయకుడని ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు కాకర్ల భీమయ్య, జిల్లా మత్స్యకారుల సంఘం చేర్మెన్ కాంత్ కుమార్, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సరాఫ్ నాగరాజ్ అన్నారు. బుధవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎర్రసత్యం 31వ వర్ధంతి సందర్భంగా పట్టణం లోని చౌక్ బజార్, సత్యనారాయణ చౌరస్తాలో ఆయన చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళ్ళర్పించి ఆత్మ శాంతికి 2నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం కాకర్ల భీమయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో పేదలకు పండ్లు పంపిణి చేశారు. ఈకార్య క్రమంలొముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు మిర్చి వెంకటయ్య, మార్కెట్ వైస్ చెర్మెన్ కొనంగేరి హన్మంతు, కౌన్సిలర్ ఆపిడె పల్లి రాము, మాజీ డిసిసిబి చెర్మెన్ చింత వెంకటయ్య, బిజెపి పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్, కాంగ్రెస్ అధికార ప్రతి నిధి సంతోష్ కుమార్, టిడిపి నాయకులు ఓం ప్రకాష్ ముదిరాజ్, ఆర్టిఎ మెంబర్ పోషల్ రాజేష్, సంజీవ్ ప్రకాష్, యాదగిరి అంజి, వెంకట్రాములు, పాండు, కుంటిమారి అశోక్, మారుతి, సిరి తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో' నిందితులకు మూడిన కాలం
# గద్వాల పోలీసుల దెబ్బకు జైలు గోడల మధ్యే జీవితం!

**కామాంధులకు వణుకు.. రెండే నెలలు, నాలుగు తీర్పులు, 53 ఏళ్ల శిక్ష!**
**చిన్నారు జోలికొస్తే జీవితం బుగ్గిపాలే: జోగులాంబ గద్వాల పోలీసుల హెచ్చరిక**
**అలంపూర్, రాజోళి, శాంతినగర్, కేటీదొడ్డి కేసుల్లో ఊచలు లెక్కిస్తున్న నిందితులు**
**ఒక్కొక్కరికి 20, 20, 10, 3 ఏళ్ల కఠిన కారాగార శిక్షలు ఖరారు**
**కోర్టులో పక్కా ఆధారాలతో ఉరితాడు బిగించిన ప్రాసిక్యూషన్.. పీపీలను సన్మానించిన ఎస్పీ**
**గద్వాల ఆగస్టు 12 (వుదయం కరస్పాండెంట్)**



అమాయక చిన్నారులు, బాలికలపై కన్నువేసే కామాంధులకు గద్వాల పోలీసులు కోలుకోలేని షాక్ ఇచ్చారు. 'తప్పు చేస్తే తప్పించుకోలేరు.. కంబీలు లెక్కపెట్టక తప్పదు' అని స్పష్టం చేస్తూ జిల్లా వ్యాప్తంగా పోక్సో కేసుల్లో శిక్షల మోత మోగించారు. దర్యాప్తులో నిర్లక్ష్యానికి తావివ్వకుండా, ప్రాసిక్యూషన్ ఆధారాలను నిలబెట్టడంతో కేవలం రెండు నెలల వ్యవధిలోనే నాలుగు కీలక కేసుల్లో నిందితులకు వరుసగా 20, 20, 10, మరియు 3 ఏళ్ల కఠిన కారాగార శిక్షలు పడేలా చేసి సంచలనం సృష్టించారు. పక్కా ఆధారాలు.. కామాంధులకు జైలు బాట! అలంపూర్, రాజోళి, శాంతినగర్, కేటీదొడ్డి పోలీస్ స్టేషన్ల పరిధిలో చిన్నారులపై అక్రమాలకు పాల్పడిన కేసుల్లో పోలీసులు తిరుగులేని ఆధారాలు సేకరించారు. కోర్టు మెట్లు ఎక్కిన క్షణం నుంచి నిందితులకు తప్పించుకునే మార్గం లేకుండా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు విజయవంతంగా వాదనలు వినిపించారు. ఈ క్రమంలో ప్రతిభ చాటిన పోక్సో కోర్టు పీపీ కె. విజయ్‌కుమార్, డీజే కోర్టు పీపీ పి. శ్రీనివాస రెడ్డి, అదనపు పీపీ జె. సుగుణదేవిలను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు.

**సాక్ష్యాలు దాగవు.. న్యాయం ఆగదు!**
కోర్టులో సాక్షులను సకాలంలో నిలబెట్టడంలో భరోసా సిబ్బంది, లైజన్ ఆఫీసర్ జిక్కిబాబు (ఎస్సై), హెడ్ కానిస్టేబుళ్లు పరమేష్, సాయిబాబా, శ్రీధర్ మరియు కోర్టు డ్యూటీ అధికారులు చూపిన చొరవను ఎస్పీ కొనియాడారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడమే మా లక్ష్యం. ఎఫ్ఐఆర్ నుంచి తీర్పు వరకు ప్రతి అడుగులోనూ కఠినంగా వ్యవహరిస్తాం" అని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. శంకర్, గద్వాల సీఐ టంగుటూరి శ్రీను, డీసీఆర్‌బీ ఎస్సై పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

**నాగర్ కర్నూల్ రూరల్, ఆగస్టు12, (వుదయం ప్రతినిధి):**




80వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు సమీపంలో మైల్ స్టోన్ యూత్ ఆధ్వర్యంలో ఈ నెల 15న రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 8 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని పాలమూరు బ్లడ్ బ్యాంక్ వారి సమక్షంలో నిర్వహిస్తున్న ఈ రక్తదాన శిబిరానికి యువత పెద్ద ఎత్తున తరలివచ్చి శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు ఇతర వివరాలకు 9603336712 మరియు 7799217934 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత నోట్ పుస్తకాలు, షూస్ పంపిణీ



**ఆగస్టు 12. (బషీరాబాద్ వుదయం )**

బషీరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, షూస్ పంపిణీ బషీరాబాద్: బషీరాబాద్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అందించిన నోట్ పుస్తకాలు మరియు ఒక జత షూస్‌ను ఈరోజు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి. బషీరాబాద్ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎస్. వెంకటేష్ మహారాజ్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఎస్. విజయలక్ష్మి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.
ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండేలా చూడాలని తెలిపారు.
అలాగే కళాశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం త్వరలోనే కళాశాలలో బాత్రూమ్‌ల నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి నోట్ పుస్తకాలు, షూస్ అందించడం పట్ల కళాశాల సిబ్బంది, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఈ నెల 14న టీయూడబ్ల్యూజే
# జిల్లా విస్తృతస్థాయి సమావేశం

**నాగర్‌కర్నూల్‌లో రాష్ట్ర నాయకులతో కీలక సమావేశం**
**నాగర్ కర్నూల్ ఆగస్టు 12 (వుదయం ప్రతినిధి):**

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 14న టీయూడబ్ల్యూజే [హెచ్-143] జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కమిటీ తెలిపింది. సమావేశానికి జిల్లాలోని యూనియన్ ముఖ్య నాయకులు, జిల్లా బాధ్యులు ఉదయం 9:30 గంటలలోపు హాజరు కావాలని కోరారు. రాష్ట్రస్థాయి ముఖ్య నాయకులు సమావేశానికి హాజరై పలు అంశాలపై దిశానిర్దేశం చేయనున్నందున సభ్యులందరూ సకాలంలో సమావేశానికి చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి ప్రాంతాల జిల్లా బాధ్యులు తమ పరిధిలోని ముఖ్య నాయకులతో సమన్వయం చేసుకుని సమావేశానికి హాజరయ్యేలా చూడాలని సూచించారు. వేశానికి హాజరు కావాలని కోరారు. సభ్యులందరూ సమయపాలన పాటిస్తూ పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది.

## దేశ ఐక్యత కోసం కాంగ్రెస్ సద్భావన యాత్ర

**డిసిసి అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి**
**నారాయణపేట టౌన్ ఆగస్టు12 (వుదయం ప్రతినిధి)**



మత సామరస్యం, సామాజిక ఐక్యతే రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్ర లక్ష్యమని నారాయణపేట డిసిసి అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి బస్సు యాత్ర కర్ణాటక రాష్ట్రం రాయచూర్ నుంచి కృష్ణా బ్రిడ్జి మీదుగా తెలంగాణలోకి ప్రవేశించిన సందర్భంగా బుధవారం ఉదయం పది గంటలకు నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే. ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం మాగనూరు, మక్తల్, ఉట్కూర్ మీదుగా నారాయణపేట జిల్లా కేంద్రంనికి చేరుకుంది. దేశ అభివృద్ధికి శాంతి, సామరస్యం, ఐక్యత ఎంతో అవసరం. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల హక్కులు, రాజ్యాంగ విలువలు, లౌకికవాదం, సామాజిక సమానత్వం కోసం నిలబడుతుందన్నారు.. నేటి యువత రాజీవ్ గాంధీ గారి ఆధునిక భారతదేశ స్వప్నాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ సద్భావన జ్యోతి యాత్ర కన్వీనర్ దోర్నై వేలు స్వామి, యాత్ర ప్రధాన కార్యదర్శి సుజేంద్ర శెట్టి, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. సలీం, అధికార ప్రతినిధి సంతోష్, మండల, పట్టణ అధ్యక్షులు కోట్ల. రవీందర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, అనంద్, కౌన్సిలర్ రవితేజ, ఆర్టిఏ బోర్డ్ డైరెక్టర్ పోషల్ రాజేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల. మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎండి గౌస్, మనోహర్ గౌడ్, జొన్నల జయంత్ రెడ్డి, బోయ. శరణప్ప, యండి. ఖాజా, బాల్ రెడ్డి, మహిమూద్ ఖురేషి, పల్ల అనిల్, మాజీద్, రవి కుమార్ గౌడ్, శ్రీకాంత్, పాల్గొన్నారు.




# మార్పు కోసమే సిపిఐ పాదయాత్ర
# కోడంగల్ లో సిపిఐ పాదయాత్ర

**కొడంగల్ వికారాబాద్ డిస్టిక్...**
**(వుదయం)**

ప్రజా వ్యతిరేక పాలనతో భారతీయ జనతా పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తుందని దేశంలో సముల మార్పులు తీసుకురావడానికి సిపిఐ పాదయాత్ర నిర్వహిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిట్, సిపిఐ కొడంగల్ నియోజకవర్గ కార్యదర్శి గంటి సురేష్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి పీర్ మొహమ్మద్ , జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్ లు అన్నారు. బుధవారం కోడంగల్ లోని సిపిఐ పార్టీ ఆధ్వర్యం లో లహౌటీ కాలనీ నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా వినాయక చౌరస్తా వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి, ఆర్థిక దోపిడికి ప్రవేట్ సంస్థలు పాల్పడే విధంగా కేంద్రం తప్పుడు నిర్ణయాలు తీసుకుంటుందన్నారు, రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన కేంద్రం మద్దతు ధరలు కల్పించడంలో విఫలమైందన్నారు.నిత్యవసర సరుకుల ధరలు సామాన్యులకు అందకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలంతా కలిసి రావాలని దేశంలో మార్పు తీసుకురావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రజాసమస్యల పరిష్కారం కోసం సిపిఐ ప్రచార జాత పాదయాత్ర నిర్వహిస్తుందని, బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలే దాని పతనానికి దారి తీస్తాయని, దేశంలో మార్పు కోసం సిపిఐ పోరాటం సాగిస్తోందన్నారు. బీజేపీ 12 ఏళ్ల పాలనలో ప్రజలకు ఉపయోగకరమైన ఒక మంచి పని చేయలేక పోయిందని, ధరలను అరికట్టడంలో, ఉద్యోగాల కల్పనలో విఫలమైందని, మహిళా రిజర్వేషన్ విషయంలో అన్ని పార్టీలు మద్దతు ఇచ్చినా దానికి నియోజకవర్గాల పునర్విభజన బిల్లును జోడించి ఆమోదింపజేసుకోవడానికి కుట్ర పన్నారన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్షలు అనేకమార్లు లీక్ అయి లక్షలాది మంది విద్యార్థులు నష్టపోయారని, చివరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాల్సి వచ్చిందని, బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని క్రమబద్ధంగా దెబ్బతీస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు.విత్తన చట్టం. విద్యుత్ సవరణ చట్టాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు, కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చే విధంగా 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని విమర్శించారు, 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచే విధానాలను తీసుకురావడం ద్వారా కార్మికుల హక్కులను హరించేందుకు ప్రయత్నిస్తుందని సమ్మె చేసే హక్కు, గుర్తింపు సంఘాల రిజిస్ట్రేషన్ వంటి హక్కులను పరిమితం చేస్తున్నారని ఆరోపించారు.వి.బి.జి. రాంజీ' చట్టాన్ని వెంటనే నిలిపివేసి, ప్రస్తుతం అమల్లో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను యథాతథంగా కొనసాగించాలన్నారు.గ్రామీణ పేదల పోరాటాల ఫలితంగా అమలులోకి వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని బలహీన పరిచే విధంగా కొత్త విధానాలు ఉన్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వి బి జి రాంజీని వెనక్కి తీసుకొని ఎం జీఎన్ఆర్ ఈజీఎస్ ను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మహిళా సంఘం నాయకురాలు సావిత్రి , ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రయ్య , ఇలియాజ్ , రాజు నాయక్ , హుస్సేన్ , ఆంజనేయులు , సాయప్ప శంకర్ నాయక్ , హనుమంతు తులసి రామ్ నాయక్ , నర్సింలు తదితరులు పాల్గొన్నారు .




# విద్యార్థులు మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

**మానసిక వైద్యురాలు డాక్టర్ అంబుజా**
**నాగర్ కర్నూల్ ఆగస్టు 12**
**(వుదయం ప్రతినిధి):**

ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగర్కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్, మానసిక వైద్యురాలు డాక్టర్ అంబుజా ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా డాక్టర్ అంబుజా మాట్లాడుతూ మానసిక రుగ్మతలు, డిప్రెషన్, మానసిక ఒత్తిడి వల్ల కలిగే ప్రభావాలను వివరించారు. విద్యార్థులు చదువుతో పాటు మానసిక ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని సూచించారు. ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలు ఎదురైనప్పుడు వాటిని దాచుకోకుండా కుటుంబ సభ్యులు, అధ్యాపకులు లేదా మానసిక వైద్య నిపుణులతో మాట్లాడాలని తెలిపారు. విద్యార్థులు ప్రతికూల ఆలోచనలకు దూరంగా ఉంటూ తగినంత విశ్రాంతి, వ్యాయామం, సానుకూల ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మదన్మోహన్, అధ్యాపకులు అంజయ్య, వనిత, ఉమాదేవి, కోదండరాములు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే రోజు 330 నిఘా నేత్రాల ప్రారంభం

**'సిద్దిపేట సురక్ష నేత్ర'తో నేరాల నియంత్రణే లక్ష్యం**
**పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్**
**సిద్దిపేట, ఆగస్టు 12**
**(వుదయం బ్యూరో)**

శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాల నియంత్రణే ధ్యేయంగా సిద్దిపేట జిల్లావ్యాప్తంగా బుధవారం ఒక్కరోజే వివిధ పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో మొత్తం 330 నిఘా కెమెరాలను ప్రారంభించినట్లు జిల్లా పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ తెలిపారు. 'సిద్దిపేట సురక్ష నేత్ర' చొరవలో భాగంగా ములుగు మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్న తిమ్మాపూర్ గ్రామంలో నూజివీడు విత్తనాల సంస్థ సహకారంతో 20 సాధారణ నిఘా కెమెరాలు, సెదిలైట్ సంస్థ సహకారంతో 2 వాహన సంఖ్య గుర్తింపు కెమెరాలు, బండ మైలారంలో 32 కెమెరాలు, అలాగే గౌరారంలో స్నేహ కోళ్ల ఫారం యాజమాన్యం సహకారంతో ఏర్పాటు చేసిన 16 కెమెరాలను కమిషనర్ స్వయంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా 1400 కంటే ఎక్కువ నిఘా కెమెరాలను అమర్చి, విజయవంతంగా పర్యవేక్షిస్తున్నామని ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిఘా కెమెరాలు సమాజానికి "మూడో కన్ను" లాంటివని, నేరస్థులను త్వరగా పట్టుకోవడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. కెమెరాలు ఏర్పాటు చేసుకున్న వారు వాటి రికార్డింగ్ పెట్టెలను ఇతరులకు సులభంగా అందేలా ఉంచకూడదని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే డయల్ 112 కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్నాయని, చదువుకున్న వారే సైబర్ నేరగాళ్ల వలలో ఎక్కువగా పడుతుండటం విచారకరమని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల భాగస్వామ్యంతోనే జిల్లాలోని అన్ని గ్రామాలు, కూడళ్లు నిరంతర నిఘా నీడలో ఉంటాయని, కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మరియు క్రైమ్ విభాగాల సహాయ పోలీస్ కమిషనర్లు నర్సింలు, రాజు, గజ్వేల్ గ్రామీణ ఇన్‌స్పెక్టర్ రవిరాజు, సాంకేతిక విభాగ ఇన్‌స్పెక్టర్ మొగిలి, ములుగు సబ్ ఇన్‌స్పెక్టర్ రఘుపతి, గౌరారం సబ్ ఇన్‌స్పెక్టర్ ఆరోగ్యం మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధనకు బి.ఎం.ఎస్ ఉద్యమం

**పాత పెన్షన్, కనీస వేతనం పెంపు ప్రధాన డిమాండ్లు - BMS రాష్ట్ర సంఘటన కార్యదర్శి రామ్మోహన్ జీ**
**నాగర్ కర్నూల్ రూరల్ ఆగస్టు 12**
**(వుదయం ప్రతినిధి):**



విద్యుత్ కార్మికులతో పాటు అన్ని శాఖల కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధనకు భారతీయ మజ్దూర్ సంఘ్ ఉద్యమిస్తుందని BMS రాష్ట్ర సంఘటన కార్యదర్శి రామ్మోహన్ జీ అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ లేబర్ చట్టాలు, కార్మికుల ప్రస్తుత పరిస్థితి, వివిధ శాఖల ఉద్యోగుల సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఉద్యోగుల భవిష్యత్ భద్రత, పెన్షన్ ప్రయోజనాలు, కనీస వేతనాల పెంపు, విద్యుత్ ఆర్టిసన్ కార్మికుల ఇబ్బందులు, స్పాట్ బిల్లర్ సిబ్బంది సమస్యలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం అమలులో ఉన్న EPF విధానానికి బదులు GPF ఆధారిత పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఉద్యోగుల పదవీ విరమణ అనంతరం భద్రత కల్పించాలంటే పాత పెన్షన్ విధానం అత్యవసరమన్నారు.కార్మికుల జీవన వ్యయాలు పెరుగుతున్న నేపథ్యంలో కనీస వేతనాన్ని ప్రస్తుతం ఉన్న రూ.15,000 నుండి రూ.30,000కు పెంచాలని, అలాగే EPF పెన్షన్‌ను రూ.1,000 నుండి రూ.15,000కు పెంచాలని డిమాండ్ చేశారు. ఇది పదవీ విరమణ చేసిన కార్మికులకు ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు.
విద్యుత్ ఆర్టిసన్ కార్మికులు ఎదుర్కొంటున్న సేవా భద్రత, పనిలో ఇబ్బందులు, సౌకర్యాల లేమి వంటి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. స్పాట్ బిల్లర్ సిబ్బంది సమస్యలపై కూడా సంబంధిత అధికారులు స్పందించాలన్నారు.కార్మికుల డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ నెల 17న జిల్లా కలెక్టర్‌కు మెమోరాండం సమర్పించి, BMS అన్ని శాఖల కార్మికులతో ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్మికుల హక్కుల సాధన కోసం BMS పోరాటాన్ని కొనసాగిస్తుందని, అన్ని వర్గాల కార్మికులు ఐక్యంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# అక్షర భాండాగారాలు.. విజ్ఞాన చైతన్య కేతనాలు!

**సాంకేతిక మోజులో కొట్టుకుపోవద్దు.. పుస్తక పఠనమే ప్రతిభకు మూలస్తంభం**
**యువత భవిష్యత్తుకు రక్షణ కవచాలు గ్రంథాలయాలు**
**గద్వాలలో శతాధిక మేధావుల నివాళి.. ఘనంగా గ్రంథాలయ దినోత్సవం**
**గద్వాల ఆగస్టు 12**
**(వుదయం కరస్పాండెంట్)**



చేతిలో పట్టిన పుస్తకం కంటికి కాంతినిస్తే.. ఆవహించిన గ్రంథాలయం జీవితానికి శాశ్వత జ్ఞాన నిధిని ప్రసాదిస్తుంది. అంతటి పవిత్రమైన విజ్ఞాన భాండాగారాలను యువత కేవలం పుస్తకాల కొట్టులుగా కాకుండా, తమ ఉజ్వల భవిష్యత్తును నిర్మించే చైతన్య వేదికలుగా మలుచు కోవాలి" అని జిల్లా గ్రంథాలయ అధికారి రామాంజనేయులు ఉద్ఘాటించారు. భారత గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్. ఆర్. రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ ప్రాంగణంలో 'జాతీయ గ్రంథాలయ దినోత్సవ' వేడుకలను అత్యంత వైభవంగా, ఉద్వేగభరిత వాతావరణంలో నిర్వహించారు. మనీషుల మేధో ఖనిజాలు.. సమాజ నైతిక పునాదులు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత ఎంఈఓ బసవరాజు, రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి భక్తిశ్రద్ధలతో నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ— "గ్రంథాలయాలంటే కేవలం కాగితాల సమాహారాలు కావు; తరతరాల మహనీయుల ఆలోచనలకు రూపునిచ్చే మేధో ఖనిజాలు. యువతలో విమర్శ నాత్మక ఆలోచనా ధోరణిని, ఉన్నత వ్యక్తిత్వాన్ని రగిలించి, విలువలతో కూడిన సంస్కారవంతమైన సమాజ నిర్మాణానికి ఇవే మూలస్తంభాలుగా నిలుస్తున్నాయి" అని స్పష్టం చేశారు. తాళపత్ర నిధుల నుంచి డిజిటల్ యుగం దాకా సాగిన విప్లవం... ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ, మన నాగరికతా వికాసంలో గ్రంథాలయాల ప్రాధాన్యాన్ని వివరించారు. "పురాణ కాలంలో మన మహర్షులు తాళపత్రాలపై రామాయణ, మహాభారతాది మహాకావ్యాలను చెక్కి జ్ఞానాన్ని భద్రపరిచారు. ఆనాడు వారు సృజించిన అక్షర సంపదే నేడు మన జీవన మూల్యాలకు, సాంస్కృతిక వైభవానికి బలమైన కవచంగా నిలిచింది" అని గుర్తుచేశారు.
ఎన్ని యాప్‌లు వచ్చినా.. పుస్తకానిదే అగ్రస్థానం!
ప్రపంచం ఎంతటి డిజిటల్ పరిజ్ఞానంతో దూసుకుపోయినా, పుస్తక పఠనం కలిగించే లోతైన విశ్లేషణను, జ్ఞాపకశక్తిని సాంకేతికత ఎప్పటికీ భర్తీ చేయలేదు" అని ఆయన ఘంటాపథంగా చెప్పారు. పోటీ పరీక్షల బరిలో నిలిచే ప్రతి అభ్యర్థి గ్రంథాలయాల ప్రశాంత వాతావరణాన్ని తమ జ్ఞాన సాధనకు ఆయుధంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. ఘన సత్కారం సమాజానికి, విద్యారంగానికి విశేష సేవలు అందించిన విశ్రాంత ఎంఈఓ బసవరాజును గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వికసించిన విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు, గ్రంథాలయ పాఠకులు మరియు ప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన వంటేరు ప్రతాప్ రెడ్డి

**వుదయం న్యూస్ కొండపాక ప్రతినిధి ఆగస్టు 12**



కొండపాక మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ కి చెందిన పలువురిని పరామర్శిస్తూ బుధవారం రోజు ఎఫ్డిసి మాజీ చైర్మన్, గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ముందుకు సాగారు.కొండపాక మండల పరిధిలోని వెలికట్ట మాజీ సర్పంచ్ గొడుగు యాదగిరి తల్లి గుండె సమస్యలతో ఆపరేషన్ చేయించుకోగ వారిని పరామర్శించారు.అనంతరం వెలికట్ట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పెరుగు అంజయ్య కంటికి ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకున్న ప్రతాప్ రెడ్డి ఆయనను పరామర్శించి, అటునుండి వెలికట్ట బీఆరెస్ పార్టీ మాజీ గ్రామ అధ్యక్షులు దేశిరెడ్డి రామచంద్రారెడ్డి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన సందర్బంగా ఆయనను పలకరించారు, అటునుండి అంకిరెడ్డిపల్లి లో ఇటీవల అనారోగ్యంతో కలకుంట్ల మల్లేశం కుమారుడు రమేష్ మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం తెలిపారు.ఆ తరువాత మర్పడగ గ్రామానికి చెందిన బీఆరెస్ పార్టీ కార్యకర్త ఆకారం రాములు ప్రమాదవశాత్తు కాలు విరిగిన విషయం తెలుసుకుని ఆయనను పరామర్శించారు ప్రతాప్ రెడ్డి. అనంతరం దమ్మకపల్లి గ్రామ సర్పంచ్ లగిశెట్టి జ్యోతి బాలస్వామి అత్తమ్మ భారతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని ఓదార్చారు.ఈ సందర్బంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా పార్టీ పరంగా ప్రతి విషయంలో అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నుండి అన్ని రంగాల ప్రజలు నానాఅవస్థలుపడుతున్నారని అన్నారు. 420 దొంగ హామీలు ఇచ్చి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని,హామీల అమలకు మాత్రం ముందుకు రావడంలేదనివిమర్శించారఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో రావాలని సబ్బండవర్గాల ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆరెస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, నాయకులు ర్యాగల దుర్గయ్య, అనంతుల ప్రశాంత్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సంజీవరెడ్డి, గాలి బాలయ్య,ఆకారం బాలరాజ్ , కోడెల రవి, ముత్యాల ఎల్లం, నాయకులు పెద్ద అంకుల శ్రీనివాస్, అంబటి భానుచందర్, దోమల ఎల్లం, గొట్టే ఐలయ్య,గోనే శ్రీనివాస్, పెరుగు ఆంజనేయులు, నరేందర్ రెడ్డి, చంద్రశేఖర్, రాజిరెడ్డి, నరసింహారెడ్డి, మంద ఐలయ్య, రాశుల రంజిత్, రాశుల యాదమ్ రావు, ఏగుర్ల తిరుపతి, తేలు యాదగిరి, బొద్దుల తిరుపతి, సింగాటం రాములు,ఆనందం, కలకుంట్ల మల్లేశం, లక్ష్మారెడ్డి, కిరణ్, ప్రదీప్, సురేందర్ రెడ్డి, దున్న సాయిలు, మెరుగు బాల నరసయ్య, అంబటి మల్లయ్య, సెల్లపురం కనకయ్య, కూరాటి రమేష్, భరత్ పటేల్, సంపత్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం కక్షతో సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకుంటోంది

**- అభివృద్ధి పనులు నిలిచిపోయాయి**
**- వ్యాపారాలు, రియల్ ఎస్టేట్ కుదేలయ్యాయి**
**- మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే రెట్టింపు వేగంతో అభివృద్ధి చేస్తాం**
**- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు**
**వుదయం, సిద్దిపేట టౌన్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిద్దిపేట అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. గతంలో పరుగులు పెట్టిన అభివృద్ధి ప్రస్తుతం నిలిచిపోయిందని, రియల్ ఎస్టేట్, వ్యాపార రంగాలు దెబ్బతిన్నాయని ఆరోపించారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లైట్ మోటార్ వెహికల్స్ అసోసియేషన్ సభ్యులకు జీవిత బీమా బాండ్లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.



కాంగ్రెస్ పాలనలో చిన్నబోయిన సిద్దిపేట
కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సిద్దిపేట చిన్నబోయిందని హరీశ్‌రావు అన్నారు. రియల్ ఎస్టేట్ రంగం పడిపోయిందని, వ్యాపారాలు తగ్గిపోయాయని, ఎక్కడ చూసినా 'టులెట్' బోర్డులు కనిపిస్తున్నాయని విమర్శించారు. కార్లు, డీసీఎంలకు గతంలో నెలకు 15 వరకు గిరాకీలు వచ్చేవని, ప్రస్తుతం ఆరేడు గిరాకీలు కూడా దొరకడం కష్టంగా మారిందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సిద్దిపేటలో రోడ్లను అభివృద్ధి చేశామని, ప్రస్తుతం ఏ రోడ్డు చూసినా గుంతలే కనిపిస్తున్నాయని విమర్శించారు.

**అభివృద్ధి పనులకు బ్రేకులు**

1,000 పడకల ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల, శిల్పారామం, రైల్వే బ్రిడ్జి, టూరిజం ప్రాజెక్టు పనులు మూడేళ్లుగా ఎక్కడికక్కడే నిలిచిపోయాయని హరీశ్‌రావు ఆరోపించారు. సిద్దిపేటలో అన్ని రకాల విద్యా అవకాశాలు ఉండాలనే ఉద్దేశంతో ఎంబీబీఎస్, అగ్రికల్చర్, వెటర్నరీ కళాశాలలను తీసుకొచ్చామని తెలిపారు.కలెక్టరేట్ వద్ద నిర్మాణంలో ఉన్న వెటర్నరీ కళాశాలను కొడంగల్‌కు తరలించారని విమర్శించారు. "సిద్దిపేటలో నిర్మిస్తున్న కళాశాలను మరో ప్రాంతానికి తరలించడం దొంగ చర్య కాదా?" అని ప్రశ్నించారు.

**మళ్లీ అధికారంలోకి వస్తే పనులు పరుగులు పెట్టిస్తాం**

**డ్రైవర్లు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి**

లైట్ మోటార్ వెహికల్స్ డ్రైవర్లు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని హరీశ్‌రావు సూచించారు. రోజుకు కనీసం 40 నిమిషాలు వాకింగ్ చేయాలని, అవకాశం ఉన్నవారు యోగా చేయాలని తెలిపారు. గుట్కా, బీడీలు, సిగరెట్లు, మద్యం వంటి ఆరోగ్యానికి హానికరమైన అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.డ్రైవర్లకు ప్రమాదం జరిగిన సమయంలో వారి కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఎల్ఎంవీ అసోసియేషన్ సభ్యులకు జీవిత బీమా చేయించినట్లు హరీశ్‌రావు తెలిపారు. కార్యక్రమాన్ని భవిష్యత్తులోనూ కొనసాగిస్తానని హామీ ఇచ్చారు.

# ప్రజల పక్షాన పోరాడిన అజేయ కమ్యూనిస్టు

**నాగర్‌కర్నూల్‌లో ఘనంగా 74వ జయంతి - నివాళులర్పించిన సిపిఎం నాయకులు**
**నాగర్‌కర్నూల్ ఆగస్టు 12**
**(వుదయం ప్రతినిధి):**



దేశంలో ప్రజల పక్షాన పోరాడిన అజేయ కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ తీగల సాగర్ అన్నారు.
సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆయన 74వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిస్టుల ఐక్యతకు, దేశ రాజకీయాల్లో విలువలకు అర్థం నేర్పిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరి అని కొనియాడారు. విద్యార్థి నాయకుడిగా జీవితం ప్రారంభించి సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగి పార్టీ నిర్మాణానికి విశిష్ట సేవలు అందించారన్నారు.
యూపీఏ ప్రభుత్వ హయాంలో దేశానికి సూచనలు, సలహాలు ఇచ్చి ప్రజాస్వామ్యానికి విలువలు నేర్పిన ఆదర్శ కమ్యూనిస్టు అని, అలాంటి వ్యక్తిని కోల్పోవడం దురదృష్టకరమన్నారు. నేటి రాజకీయాలు మలినమైన తరుణంలో సీతారాం ఏచూరి లాంటి నాయకుని సూచనలు యువతకు, కార్మిక వర్గానికి, ప్రజా పోరాటాలకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పట్ల బాధ్యత మరిచి తప్పించుకుంటోందని విమర్శించారు. ఆయన ఆశయాలు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతాయన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. శ్రీనివాసులు, కందికొండ గీత, సి. ఆంజనేయులు, దేశ్య నాయక్, ఎం. ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య, నరసింహ, ఎం. శ్రీనివాసులు, శంకర్ నాయక్, గుంపల్లి అశోక్, నాగరాజు, బాలస్వామి, శివవర్మ, కాశన్న, మధు, తారా సింగ్, రవి, సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కాశన్న, శివ పాల్గొన్నారు

# ప్రాణాలు పోతున్న పట్టించుకోరా..?

**మట్టి రోడ్డును తలపిస్తున్న బీటీ రోడ్డు**
**15 ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోని రోడ్డు**
**బురదమయంగా బీటీ రోడ్డు**
**అంబులెన్స్ కూడా రాలేని దుస్థితి**
**అధికారుల తీరుపై గ్రామస్తుల అసహనం**
**రోడ్డు కోసం ఆందోళనలు చేస్తామని గ్రామస్తుల డిమాండ్**
**మిరుదొడ్డి, ఆగస్టు 12, వుదయం:**



సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం కాసులాబాద్ గ్రామం నుండి హబ్సిపూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారి మట్టి రోడ్డును తలపిస్తోంది.సుమారు ఐదు కిలోమీటర్ల పరిధి ఉన్న ఈ రోడ్డు వెంట నిత్యం కాసులాబాద్ గ్రామ ప్రజలు దుబ్బాక, రామయంపేట, సిద్దిపేట పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. సుమారు 15 సంవత్సరాల క్రితం కంకర రోడ్డును బీటీ రోడ్డుగా మార్చారు. అప్పటి నుండి ఇప్పటివరకు ఒక్కసారి కూడా రోడ్డు మరమ్మతులు జరగలేదని గ్రామస్తులు వాపోతున్నారు. రెండు సంవత్సరాల క్రితం కాసులాబాద్ గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి శ్రీకర్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రోడ్డు అధ్వానంగా ఉండటంతో అదుపు తప్పి కింద పడి ప్రాణాలు కోల్పోయిన ఘటన కూడా జరిగింది. ప్రస్తుతం రోడ్డు వెంట వెళ్లాలంటే ప్రజలు భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. కనీసం అంబులెన్స్ కూడా రాలేని దుస్థితి ఏర్పడింది. సరైన రోడ్డు మార్గం లేక కాసులాబాద్ నుండి మిరుదొడ్డి మీదుగా రామాయంపేట, దుబ్బాక, సిద్దిపేట ప్రాంతాలకు వెళ్లాలంటే సుమారు 10 కిలోమీటర్లు అదనంగా ప్రయాణించాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నామమాత్రంగా పరిశీలించి వెళ్లిపోవడం తప్ప సమస్యను పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

**ప్రాణాలు పోతున్న పట్టించుకోరా..?**

ఎన్నో ప్రమాదాలకు నిలయంగా మారిన ఈ బీటీ రోడ్డును వెంటనే పునరుద్ధరించి రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని స్థానిక ఉప సర్పంచ్, ఉప సర్పంచ్ల ఫోరం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రాజు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రోడ్డు కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. రోడ్డు వెంట ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయని అధికారులకు చెప్పిన పట్టించుకోకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పి.ఆర్.సి వెంటనే ప్రకటించాలి
# యు.ఎస్.పి.సి




*** పెండింగ్ డి.ఏ లు, పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్**
*** తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత**
**అక్బర్‌పేట-భూంపల్లి, ఆగస్టు 12, వుదయం:**

వేతన సవరణ సంఘం నివేదికను వెంటనే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాలను విడుదల చేయాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాటం కమిటీ (యు.ఎస్.పి.సి) ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. యు.ఎస్.పి.సి దశల వారి పోరాటంలో భాగంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసిన అనంతరం జిల్లా నాయకులు ర్యాకం మల్లేశం, గూడూరి శివాజీ ఆధ్వర్యంలో తహసీల్దార్ బాలరాజు కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పి.ఆర్.సి ని వెంటనే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న 6 డి.ఏ లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను కె.జి.బి.వి పాఠశాలల ఉపాధ్యాయులకు కూడా వర్తింపజేయాలని కోరారు. 2003 డి.ఎస్.సి ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపచేయాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం సి.పి.ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్. యాదయ్య, కె. హరికృష్ణ, ఎం. యాదయ్య పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ



**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి**
**మహబూబ్ నగర్ ఆగష్టు 12**
**(వుదయ ప్రతినిధి )**

ఆసుపత్రి ,అభయప్రదఅస్పత్రి ,మారుతి ఆసుపత్రి,వెన్నెల ఆసుపత్రి,ఆరోగ్య ఆసుపత్రి తదితరప్రైవేట్ ఆసుపత్రులను బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఏ.శ్రీనివాసులుఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రైవేట్ ఆసుపత్రులు అన్ని తప్పనిసరిగా వివిధ వైద్య సేవలకు తీసుకునే చార్జెస్ ను తప్పనిసరిగా తెలుగు ఇంగ్లిష్ భాషలలో ప్రదర్శించాలని ఆయన ఆదేశించారు. ఆసుపత్రి లో పని చేసే వైద్యులు, సిబ్బంది వివరాలను మారినప్పుడు ఆఫీసులో అప్డేట్ చేయించుకోవాలని ఆదేశించారు.
బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ ఒప్పంద పత్రం, పొల్యూషన్ కంట్రోల్ సర్టిఫికెట్లు, ఫైర్ సేఫ్టీ ఆడిట్ రిపోర్ట్ లు లేని కొన్ని ఆసుపత్రులకు ఖచ్చితంగా సమర్పించాలని,లేనిచో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం జిల్లా కలెక్టర్ అనుమతితో తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో ప్రోగ్రాం అధికారి డా. రాజు, డా. పులి విద్య, హెల్త్ ఎడ్యుకేటర్ హన్మంతు, సుభాష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై దాడికి నిరసనగా రెండు రోజుల పాటు కోర్టు విధుల బహిష్కరణ

**ఆగస్టు 12, 13 తేదీల్లో న్యాయవాదులు విధులకు దూరం**
**నాగర్ కర్నూల్ రూరల్ ఆగస్టు 12**
**(వుదయం ప్రతినిధి):**

నాగర్‌కర్నూల్‌కు చెందిన సీనియర్ న్యాయవాది ఎం. వేణుగోపాల్‌రావుపై ఆగస్టు 5న ఆయన కార్యాలయంలో జరిగిన దాడిని ఖండిస్తూ నాగర్‌కర్నూల్ జిల్లా బార్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది.దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఆగస్టు 12, 13 తేదీల్లో రెండు రోజుల పాటు న్యాయవాదులు కోర్టు విధులకు దూరంగా ఉండాలని ఎగ్జిక్యూటివ్ కమిటీ తీర్మానించింది. సీనియర్ న్యాయవాదికి సంఘీభావంగా, దాడికి నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏ. పర్వతరెడ్డి తెలిపారు.ఈ మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అదనపు జిల్లా న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి తదితర న్యాయస్థానాలకు బార్ అసోసియేషన్ తరఫున సమాచారం అందించారు. సీనియర్ న్యాయవాదిపై జరిగిన దాడికి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో న్యాయవాదుల భద్రతకు తగిన చర్యలు చేపట్టాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. రెండు రోజుల నిరసన కార్యక్రమానికి సభ్యులందరూ సహకరించాలని బార్ అసోసియేషన్ కోరింది.